


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 12-01-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 120 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# ధర్మవరానికి జలహారతి



- కనుచూపు మేరలో నీళ్లున్నాయి
- రాష్ట్రమంతా నదుల సంగమం చేస్తాం
- అన్ని విధాలా పేదలకు అండగా ఉంటా
- రైతుల కళ్లలో ఆనందమే నా లక్ష్యం
- చెరువు గట్టుపై పైలాన్ ఆవిష్కరణ
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ధర్మవరం: కనుచూపు మేరలో నీళ్ల ఉన్నాయని, ఇది విశాఖ, నెల్లూరు, మచిలీపట్నం కాదని అనంతపురం జిల్లా ధర్మవరం అని, ధర్మవరం వెనుక ఒక సముద్రాన్ని చూస్తున్నామని, అదే తాను కోరుకున్నానని, తన జన్మ ధన్యమైందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ధర్మవరంలో గురువారం జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యుద్ధానికి పోతే తరువాయి 2లో

# నేడు మోదీతో చంద్రబాబు సమావేశం



అమరావతి: ప్రధానమంత్రి నరేంద్రమోదీతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆపాయింట్‌మెంట్ ఖరారైంది. శుక్రవారం ఉదయం 10.40కి ప్రధాని మోదీతో చంద్రబాబు సమావేశం కానున్నారు. నియోజకవర్గాల పునర్విభజన, రెవెన్యూ లోటు, పోలవరంపై సీఎంల సమావేశం, విభజన చట్టంలోని అంశాలపై ప్రధానితో చంద్రబాబు చర్చించనున్నారు. ఇందుకోసం ప్రధానికి వివరించే అంశాలపై నివేదిక రూపొందించి... దాన్ని చంద్రబాబుకు అందించారు.

## ఫేస్ బుక్, ఓఎల్ఎక్స్, ట్విట్టర్, వీడియోలు..

# ఆన్‌లైన్‌లో అమ్మకానికి కాదేదీ అనర్హం

పందెంకోళ్ల అమ్మకాలు..

ఈ కామర్స్ పుణ్యమా అని కోడి షాపింగ్

తూర్పుగోదావరి: సంక్రాంతికి కోడి పందేలుంటేనే అసలు మజా. ఇప్పటికే ఉభయ గోదావరి జిల్లాల్లో పందేల సందడి మొదలైపోయింది. తమ కోడి గెలుపును ప్రతిష్టగా భావించే పందెం రాయుళ్లు చాలా మందే ఉంటారు.

అందుకే నెలల ముందు నుంచి కోళ్లను పెంచుతుంటారు. ఓ రేంజ్‌లో ట్రైనింగ్ ఇచ్చి పోటీలకు సిద్ధం చేస్తుంటారు. అప్పటికప్పుడు కోళ్లను కొనాలనుకునేవారు.. పేరు పొందే ప్రాంతాలకు వెళ్లి.. పందెం కోళ్లను కొనుగోలు చేస్తుంటారు. ఐతే ఇప్పుడు అలాంటి వాళ్లకు ఈజీ అయ్యేలా రైతులు కొత్త పద్ధతి ఫాలో అవుతున్నారు.

కోళ్లను పెంచే రైతులు ఆన్‌లైన్‌ను తరువాయి 2లో



# ఏపీ నాలా బిల్లుకు గవర్నర్ ఆమోదం



హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ నాలా బిల్లుకు గవర్నర్ నరసింహన్ ఎట్టకేలకు ఆమోదం తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన వివరణతో సంతృప్తి చెందిన ఆయన ఆర్డినెన్స్ కు ఆమోదముద్ర వేశారు. గతంలో ఈ బిల్లును తిప్పిపంపిన గవర్నర్ మరోసారి వెనక్కి పంపారు. గతంలో ఆర్డినెన్సు రూపంలో తెచ్చినప్పుడు లేవనెత్తిన అభ్యంతరాలనే గవర్నరు మరోమారు వ్యక్తం చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో ఈ బిల్లుపై ప్రభుత్వం తరువాయి 2లో

# సంక్రాంతికి ప్రత్యేక బాదుడు..

రద్దీ తట్టుకునేందుకు ప్రత్యేక రైళ్లు, బస్సులు



విజయవాడ/హైదరాబాద్: సంక్రాంతి తెలుగువాళ్ల అతి పెద్ద పండుగ... సొంతూరికి దూరంగా ఎక్కడెక్కడికో ఉద్యోగాల కోసం.. ఉపాధికోసం తరలి వెళ్లిన వారందరూ ఖచ్చితంగా ఈ పండగకు స్వస్థలానికి వెళ్లాలని ప్రయత్నిస్తారు. అందుకే ఆ సమయంలో అటు రైళ్లు, ఇటు బస్సులు అన్నీ విపరీతమైన రద్దీగా నడుస్తుంటాయి. సంక్రాంతి పండుగకు ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని వివిధ మార్గాల్లో ప్రత్యేకంగా సువిధ రైళ్లను ఏర్పాటు చేశారు. మరోవైపు విజయవాడ నుంచి హైదరాబాద్ కు వచ్చేందుకు ప్రత్యేక బస్సులతో పాటు వివిధ ప్రాంతాలకు మొత్తం మీద 1,000 స్పెషల్ బస్సులను ఏర్పాటు చేసినట్లు ఎపిఎస్ ఆర్టీసీ తెలిపింది. ఈ నేపథ్యంలో అటు రైల్వే శాఖ, ఇటు ఆర్టీసీ సంక్రాంతి రద్దీని దృష్టిలో పెట్టుకొని ప్రయాణికులపై ప్రత్యేక బాదుడు కూడా షురూ చేశాయి. గమనించాల్సిన విషయం ఏమిటంటే... సాధారణ రైళ్ల కంటే ఈ రైళ్లలో చార్జీలు అధికంగా ఉంటాయి. హైదరాబాద్-కాకినాడ స్పెషల్ ట్రైన్ (నంబర్-07003) ఈ నెల తరువాయి 2లో

# మేడారం యాత్రికులకు హెలికాప్టర్ సేవలు

- ప్రత్యేక అధికారిగా కరుణ నియామకం
- పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి
- సీఎస్ ఎస్‌పీ సింగ్ అధికారులకు ఆదేశాలు



హైదరాబాద్: ఈ నెల 31 నుంచి ప్రారంభంకానున్న మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు కుంభమేళ తరహాలో ఏర్పాట్లు చేయాలని సీఎస్ ఎస్‌పీ సింగ్ అధికారులను ఆదేశించారు. మేడారం జాతర ఏర్పాట్లపై సీఎస్ గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు కొనసాగనున్న జాతరకు సంబంధించి టూరిజం శాఖ ప్రత్యేక బ్రోచర్‌ను సీఎస్ విడుదల చేశారు. జాతరకు ప్రచారం కోసం సోషల్ మీడియాను ఉపయోగించు కోవాలని సీఎస్ అధికారులను ఆదేశించారు. జాతరకు వచ్చే విదేశీ భక్తుల తరువాయి 2లో

# ఆ నాణేలు ఉపసంహరించాలని పిల్

## తోసిపుచ్చిన దిల్లీ హైకోర్టు

దిల్లీ: మతపరమైన చిహ్నాలు ఉన్న నాణేలను ఉపసంహరించాలని కోరుతూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని దిల్లీ హైకోర్టు తోసిపుచ్చింది. ఇది లౌకికవాదంపై ఏమాత్రం ప్రభావం చూపదని స్పష్టం చేసింది. దిల్లీకి చెందిన నఫీస్ ఖాజీ, అబూ సయీద్ అనే ఇద్దరు ఈ వ్యాజ్యం దాఖలు చేశారు.

2010, 2013 సంవత్సరాల్లో బృహదీశ్వర ఆలయం, వైష్ణోదేవి ఆలయ చిహ్నాలతో కూడిన నాణేలను ఆర్‌బీఐ జారీ చేసింది. ఇది లౌకికవాదానికి వ్యతిరేక మంటూ వ్యాజ్యం వేశారు. వాటిని ఉపసంహరించుకోవాలని రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆర్థిక మంత్రిత్వ శాఖలకు ఆదేశాలివ్వాలని తరువాయి 2లో

# నేను ఎవ్వరికీ భయపడను

## లాలూ మనుషుల సంగతి తేల్చండి.. యోగి సంచలన ఆదేశాలు.

లక్నో: లాలూ ప్రసాద్ యాదవ్ అనుచరుల నుంచి తనకు బెదిరింపులు వస్తున్నాయన్న సీబీఐ జడ్జి శివపాల్ సింగ్ ఆరోపణలపై యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ విచారణకు ఆదేశించారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపి సాధ్యమైనంత త్వరగా నివేదిక సమర్పించాలని ఝాన్సీ కమిషనర్ అమిత్ గుప్తాకు ఆదేశాలు జారీచేశారు. కాగా జడ్జిని బెదిరించిన వ్యవహారంలో జలావున్ జిల్లా కలెక్టర్ మన్నన్ అక్తర్‌పైనా ఆరోపణలు రావడంతో... ఆయన కూడా ఇవాళ స్పందించారు. నేను శివపాల్ సింగ్‌తో ఇంతవరకు ఫోన్‌లో ఎప్పుడూ మాట్లాడలేదు. అదే జరిగిఉంటే ఆయన బహిరంగ ప్రకటన చేయాలి. నాపై ఆరోపణలు వచ్చిన తేదీల్లో నేను అస్సాంలో సొంతూరులో సెలవుపై ఉన్నాను... అని పేర్కొన్నారు.

దాణా కుంభకోణం కేసులో లాలూను నిందితుడిగా గుర్తించిన సీబీఐ కోర్టు ఇటీవల లాలూకి మూడున్నరేళ్ల జైలు శిక్ష విధించిన సంగతి తెలిసిందే. ఈ తరువాయి 2లో






# వాహనం ఢీకొని బాలుని మృతి

యానాం : స్థానిక సావిత్రినగర్ రోడ్డు మార్గంలో ఓఎన్‌జిసి కార్యాలయం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 7 సంవత్సరాల బాలుడు మృతిచెందినట్లు కోరంగి ఎస్సై సుమంత్ తెలిపారు. గురువారం ఉదయం 11.30 గంటల సమయంలో ఓఎన్‌జిసి వద్ద సావిత్రినగర్ రోడ్డు మార్గంలో విజయవాడ అశోక్‌నగర్‌కు చెందిన గోగినేని సాయి వెంకట ప్రణీత్‌ను మునిసిపాలిటీకి చెందిన వాహనం ఢీకొట్టడంతో ఆ బాలుడు అక్కడికక్కడే మృతిచెందినట్లు ఎస్ఐ తెలిపారు. విజయవాడ నుండి తాతయ్య వెలమంచలి వెంకట గోపాలరావుతో విహార యాత్ర నిమిత్తం దిండు ప్రాంతాన్ని సందర్శించి యానాం విచ్చేసి అతిథి గృహంలో గది అడుగగా 12 గంటలకు గది ఇస్తాం రండి అని చెప్పడంతో యానాంలో గిరియంపేటలో ఉన్న ఓబ్లిక్ టవర్‌ను సందర్శించేందుకు వెళ్లగా ఓఎన్‌జిసి సమీపంలో కారును నిలుపుదల చేశారు. ఆ సమయంలో కారునుండి తలుపు తీసుకుని బాలుడు దిగుతుండగా పివై 043337 వాహనం నడుపుతున్న డ్రైవర్ లంకా ఆనందరావు ఢీకొట్టడంతో బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో గిరియంపేట బ్రాంచి ఆసుపత్రికి తీసుకువెళ్లగా ప్రథమ చికిత్స నిర్వహించి అనంతరం యానాం ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సుమంత్ తెలిపారు. బాలుని మృతదేహాన్ని యానాం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచి కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చామన్నారు. బాలుని మృతితో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో ఆసుపత్రి వద్దే కన్నీరు మున్నీరుగా విలపించారు. దీంతో ఈ ఘటన ప్రజలను కలిచివేసింది.

# ఘనంగా శాస్త్రి వర్ధంతి

యానాం : స్వాతంత్ర్య సమర యోధుడు, మాజీ ప్రధాన మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతిని యానాంలో ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం స్థానిక ఫెర్రీ రోడ్డులో గల లాల్ బహదూర్ శాస్త్రి కాంశ్య విగ్రహానికి మునిసిపల్ కమిషనర్ జి. గౌరీ సరోజిని, ప్రభుత్వ ఆసుపత్రి డీడీ ప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సమాచార శాఖాధికారి తాళ్ల సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.ఎ. సిరాజుద్దీన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మట్టపర్తి సుబ్బారావు, పలువురు నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో కూడారై ఉత్సవం

భీముని పట్నం: కృష్ణాకోలనిలో కొండమీద ఉన్న శ్రీ శ్రీ శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో దనుర్మాస మహోత్సవాలు సందర్భంగా స్వామివారికి 108 గంగా ళములతో క్షీరాన్నం విశేష ప్రసాదము స్వామి వారికీ నివేదించారు ఈ పూజా కార్యక్రమంకు భక్తులు అధిక సంఖ్యలో పాలుగున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ అద్యక్షుడు గాడు అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## మొదటి పేజీ తరువాయి

### ధర్మవరానికి జలహారతి

ఏ విధంగా పోరాటానికి సిద్ధమవుతారో, పేదరికంపై గెలుపునకు తెలుగింటి ఆడబిడ్డలు సిద్ధమయ్యారని, తప్పకుండా విజయం సాధిస్తారని సీఎం కొనియాడారు. తనది పేదవారి కులమని, అన్ని విధాలా పేదలకు అండగా ఉంటానని చంద్రబాబు స్పష్టం చేశారు. కృష్ణా-పెన్నా, వంశధార-నాగావళిని అనుసంధానం చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రమంతా నదుల సంగమం చేస్తామని అన్నారు. అవసరమైతే అనంతపురానికి శ్రీకాకుళం నుంచి వరద నీరు తరలిస్తామని చంద్రబాబు పేర్కొన్నారు. రాయలసీమను రతనాలసీమగా మార్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని, రైతుల కళ్లలో ఆనందం చూడటమే తమ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. అంతకుముందు అనంతపురం పర్యటనకు వచ్చిన చంద్రబాబు ధర్మవరం చెరువుకు జలహారతి ఇచ్చిన అనంతరం చేప పిల్లలను వదిలారు. తర్వాత బోటులో ఎక్కి చెరువును పరిశీలించారు. అలాగే ధర్మవరం చెరువు గట్టుపై పైలాన్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబుతోపాటు మంత్రులు పరిటాల సునీత, కాల్వ శ్రీనివాసులు, ఎమ్మెల్యే సూర్యనారాయణ, స్థానిక నేతలు, ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

### సంక్రాంతికి ప్రత్యేక బాదుడు..

13న రాత్రి 8.15కు నాంపల్లి నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 7.25 కు కాకినాడ చేరుతుంది. కాకినాడ-సికింద్రాబాద్ స్పెషల్ ట్రైన్ (నంబర్-07459) ఈ నెల 18న రాత్రి 10.30కు కాకినాడ నుంచి బయలుదేరి మర్నాడు ఉదయం 9 గంటలకు సికింద్రాబాద్ చేరుతుంది. సికింద్రాబాద్-నర్సాపూర్ స్పెషల్ ట్రైన్ (నంబర్-82714) 12న సాయంత్రం 7.15కు సికింద్రాబాద్ నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 6 గంటలకు నర్సాపూర్ చేరుకుంటుంది. మరి కొన్ని...స్పెషల్ ట్రైన్స్ హైదరాబాద్-కొచువెలి స్పెషల్ ట్రైన్ (నంబర్-07115/07116) ఈ నెల 20, 27, ఫిబ్రవరి 3, 10, 17, 24, మార్చి 3, 10, 17, 24, 31 తేదీల్లో రాత్రి 9 గంటలకు నాంపల్లి నుంచి బయలుదేరి రెండో రోజు ఉదయం 3.20కి కొచువెలి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఈ నెల 22, 29, ఫిబ్రవరి 5, 12, 19, 26, మార్చి 5, 12, 19, 26, ఏప్రిల్ 2 తేదీల్లో ఉదయం 7.45కు బయలుదేరి రెండో రోజు మధ్యాహ్నం 2 గంటలకు నాంపల్లి కి చేరుకుంటుంది. విజయవాడ-సికింద్రాబాద్ మధ్య నడిచే పలు రైళ్లకు అదనపు బోగీలు ఏర్పాటు చేయనున్నారు. ప్రత్యేక బస్సులు... సర్వీసులు.. ఇలా సంక్రాంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ ఆర్ టిసి) కృష్ణా రీజియన్ భారీ సంఖ్యలో దూర ప్రాంతాలకు ప్రత్యేక సర్వీసులు నడపాలని నిర్ణయించింది. అందుకు షెడ్యూల్ కూడా ప్రకటించింది. హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, విశాఖపట్నం ప్రాంతాలతోపాటు లోకల్‌గా రాయలసీమ, రాజమండ్రి సెక్టార్‌లకు ప్రత్యేక బస్సులు నడపాలని నిర్ణయించింది. గత ఏడాది 947 బస్సులు నడపగా ఈ ఏడాది 1000కి పైగా నడపాలన్న లక్ష్యాన్ని రీజియన్ అధికారులు నిర్దేశించుకున్నారు. అలాగే 24 గంటలపాటు అధికారులు విధులు నిర్వహించేలా ఉన్నతాధికారులు డ్యూటీ చార్టు తయారు చేశారు.బస్‌స్టేషన్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, బస్సుల పరంగా సమాచారం కోసం 9959225454, 99592 25467 నెంబర్లకు ఫోన్ చేయాలని తెలిపారు.

### మేడారం యాత్రికులకు హెలికాప్టర్ సేవలు

కోసం ప్రత్యేక ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా జాతర కోసం ప్రత్యేక అధికారిగా కరుణను నియమించినట్లు పేర్కొన్నారు. మేడారంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, యాత్రికులకు హెలికాప్టర్ సేవలు అందించాలని అన్నారు.

### ఆన్‌లైన్‌లో అమ్మకానికి కాదేదీ అనర్హం

అవలీలగా వాడేస్తున్నారు. సోషల్ నెట్ వర్కింగ్ సైట్లలో వ్యాపారం మొదలెట్టేశారు. ఫేస్ బుక్, ఓఎల్‌ఎక్స్, ట్విట్టర్‌లో కోళ్లను ప్రదర్శించి అమ్మకానికి ఉంచుతున్నారు. కోడి జాతి ఏంటి.. దాని వివరాలు ఏంటన్న విషయాలతో పాటు.. కోళ్ల వీడియోలు కూడా పెట్టి కొనుగోలుదారులను ఆకర్షిస్తున్నారు. ఆర్డర్ చేస్తే చాలు ఇంటికి నేరుగా తీసుకొస్తున్నారు.

సంక్రాంతికి నెలల ముందు నుంచే కోళ్లను పెంచుతుంటారు రైతులు. హై క్లాస్ సదుపాయాలు కల్పిస్తూ.. వ్యాయామాలు కూడా చేయిస్తుంటారు. ఐతే కోళ్ల మీద ప్రేమతోనే వాటిని పెంచుతామని.. పందాల గురించి తెలియదని ఎలాంటి సంబంధం లేదని రైతులు అంటున్నారు. ఎక్కడికో వెళ్లి కొనుక్కునే శ్రమ లేకుండా.. ఇలా ఆన్ లైన్‌లో కూడా పందెం కోళ్ల అమ్మకాలు నిర్వహించడం బాగుందని కొనుగోలుదారులు అంటున్నారు. ఈ కామర్స్ పుణ్యమా అని.. ఇప్పుడు ఇంటి నుంచి బైటికి అడుగు పెట్టకుండానే.. షాపింగ్ చేసుకునే వీలు కలుగుతోంది. బట్టలు, వస్తువులే కాదు... ఇప్పుడు పందెం కోళ్లు కూడా ఆన్ లైన్‌లో దొరకుతుండడంపై.. సోషల్ మీడియాలో సెటైర్లు వినిపిస్తున్నాయి.

### నేను ఎవ్వరికీ భయపడను

నెల 4న శిక్ష ఖరారు చేస్తున్న సందర్భంగా రాంచీ సీబీఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి శివపాల్ సింగ్ మాట్లాడుతూ.. దాణా కేసులో తీర్పుపై లాలూ ప్రసాద్ అనుచరులు నన్ను బెదిరిస్తూ ఫోన్లు చేస్తున్నారు. నేను వారికి భయపడే ప్రసక్తే లేదు. చట్టపరంగా ముందుకెళ్లడంపై నిర్ణయం తీసుకుంటా.. అని వ్యాఖ్యానించారు.

### ఏపీ నాలా బిల్లుకు గవర్నర్ ఆమోదం

గురువారం మరోసారి గవర్నర్‌కు వివరణ ఇచ్చింది. దీనిపై సంతృప్తి చెందిన ఆయన ఎట్టకేలకు నాలా బిల్లుకు ఆమోదముద్ర వేశారు. ఇటీవల ముగిసిన రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో ఏపీ వ్యవసాయ భూమి (సాగేతర అవసరాలకు భూమి మళ్లింపు- నాలా) చట్టానికి సవరణలు చేస్తూ బిల్లును ఆమోదించారు.

### ఆ నాణేలు ఉపసంహరించాలని పిల్

పేర్కొన్నారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ గీతా మిత్తల్, జస్టిస్ సి.హరిశంకర్‌తో కూడిన ధర్మాసనం వ్యాజ్యాన్ని తోసిపుచ్చింది. ఇది ఎంతమాత్రం లౌకికవాదానికి చేటు చేయదని పేర్కొంది. నాణేల జారీ అనేది మతపరంగా ఏమేరకు ప్రభావం చూపుతుందన్న విషయంపై పిటిషనర్ల వాదన సహేతుకంగా లేని కారణంగా పిల్‌ను తోసిపుచ్చింది.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

## - ఎమ్మెల్సీ రెడ్డి సుబ్రహ్మణ్యం - ఘనంగా ముగిసిన యుటిఎఫ్ టీచర్ ఒలింపిక్స్

రావులపాలెం : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తద్వారా ఒత్తిడిలను దూరం చేస్తాయని ఎమ్మెల్సీ రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. ఆదివారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా జరుగుతున్న జిల్లా స్థాయి టీచర్ ఒలింపిక్స్ జిల్లా యూనియన్ అధ్యక్షులు డి.వి. రాఘవులు అధ్యక్షతన జరిగిన ముగింపు సమావేశానికి ఎమ్మెల్సీ సుబ్రహ్మణ్యం ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని యుటిఎఫ్ క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ఎస్.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ గత సంవత్సరం సాంస్కృతిక వారోత్సవాలు నిర్వహించామని ఈ ఏడాది క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించడానికి రావులపాలెం యుటిఎఫ్ శాఖ చేసిన కృషి అభినందనీయమన్నారు. ఈ సందర్భముగా పోటీలలో గెలుపొందిన ఉపాధ్యాయ క్రీడాకారులకు ఎమ్మెల్సీ సుబ్రహ్మణ్యం బహుమతులు అందజేసారు. ఈ క్రీడా పోటీలను నిర్వహించిన వ్యాయామ ఉపాధ్యాయులు రవిరాజు, గోపాలరాజు తదితరులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ బండారు వెంకట సత్తిబాబు, ఉప సర్పంచ్ కొవ్వూరి జగన్నాధరెడ్డి, యుటిఎఫ్ జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలు ఎన్ అరుణకుమారి, జిల్లా కార్యదర్శి జ్యోతిబసు, మండల అధ్యక్ష కార్యదర్శులు కె లక్ష్మీపతిరావు, ఎన్ డేవిడ్‌రాజు, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ వై.వి.ఎస్.ఎన్. బాలాజి, జోగా అప్పారావు, కె.వి. ప్రసాద్‌బాబు, బి శ్రీనివాసరావు, ఎమ్. విజయగౌరి పి. కృష్ణయ్య, ఎన్. విశ్వనాథ్, జె. సత్యనారాయణ, జి. అప్పలనాయుడు, షరీఫ్, పి. నాగేశ్వరరావు, వాషింగ్టన్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలు వీరే :

వాలీబాల్ మెన్స్ విభాగంలో అంబాజీపేట ప్రథమ స్థానంలో నిలవగా, అడ్డతీగల ద్వితీయ స్థానంలో నిలిచింది. అలాగే కబడ్డీ పోటీలలో కోరుకొండ ప్రథమ స్థానంలో ఉండగా, పి. గన్నవరం రెండవ స్థానంలో నిలిచాయి. షటిల్ డబుల్స్ విభాగంలో రాజోలు ప్రథమస్థానం, ఆత్రేయపురం రెండవ స్థాయం సాదించాయి. కేరమ్స్ పోటీలలో రావులపాలెంకు చెందికు ఎ. సత్య కుమార్ మొదటిస్థానం సాదించారు. అలాగే చెస్ విభాగంలో పిఠాపురంకు చెందిన ఎన్. అప్పారావు ప్రథమ స్థానంలో నిలిచారు. మహిళా విభాగంలో త్రోబాల్ పోటీలలో ఆత్రేయపురం ప్రథమ స్థానంలో నిలవగా, గోకవరం ద్వితీయ స్థానంలో నిలిచింది. అలాగే టెన్నీ కోయిట్ పోటీలలో రావులపాలెం ప్రథమ స్థానంలో ఉండగా, రామచంద్రపురం రెండవ స్థానంలో నిలిచాయి. షటిల్ డబుల్స్ విభాగంలో రావులపాలెం ప్రథమస్థానం, రాజమండ్రి (అర్బన్) రెండవ స్థాయం సాదించాయి. కేరమ్స్ పోటీలలో రంపచోడవరంకు మొదటి, రాజమండ్రి (అర్బన్) ద్వితీయ స్థానం సాదించారు.

## వైభవంగా పలు కళాశాలల్లో

# సంక్రాంతి సంబరాలు



రావులపాలెం : మండలంలో పలు స్కూళ్ళ, కళాశాలల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. తెలుగు వారి సంస్కృతి ఉట్టిపడేలా అంగరంగా వైభవంగా పల్లె వాతవారణంలో ఈ సంబరాలను విద్యార్థులు, అధ్యాపకులు అత్యంత ఉల్లాసంగా జరుపుకున్నారు. సంక్రాంతి సందర్భముగా మండలంలో లిటిల్ ఫ్లవర్ స్మార్ట్ స్కూలు, సంహిత కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, శారదా పబ్లిక్ స్కూలు, ఎస్.వి.జి. స్కూలు వంటి మండలంలో అన్ని స్కూళ్ళలో హరిదాసులు, గొబ్బెమ్మలు, బొమ్మల వేషదారణలు, జంగం దొర, కొమ్మదాసరి, పిట్టలదొర, కొమ్ముదాసరి, సోదెమ్మ, వేంకటేశ్వర స్వామి వేషధారణలు, ఎద్దుల బండి చూపరులను ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయినిలు చేసిన 18 రకాల సాంప్రదాయ పిండి వంటలతో, పొంగలి ప్రసాదంతో అందించారు. ఈ సందర్భముగా విద్యార్థులకు రంగు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం కోడి పందాలు, భోగి మంటలతో విద్యాలయాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పదహారణాల తెలుగు పండుగని, ఎక్కడ చూసినా తెలుగు సాంప్రదాయం ఉట్టి పడుతుందని, పండిన పంట చేతికంది వ్యవసాయదారులందరూ సంతోషంగా ఈ పండుగను జరుపుకుంటాని లిటిల్ ఫవర్ స్కూలు అధినేత పివిఎస్ సూర్యకుమార్ అన్నారు.

రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్.ఎఫ్.ఐ. (భారత విద్యార్థి ఫెడరేషన్) ఆధ్వర్యంలో సంక్రాంతి ఆటల పోటీలు నిర్వహించారు. వాలీబాల్, కబడ్డీ, పరుగుపందెం, ఎస్సే రైటింగ్ నిర్వహించారు. సంహిత విద్యా సంస్థల్లో ఏఓ రాజ్‌కుమార్ రాజు ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులు తెలుగుదనం ఉట్టి పడే విధంగా తెలుగు సాంప్రదాయ వస్త్రదారణ, విద్యార్థినుల కోలాటాలు, భరతనాట్య ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి.



విశాఖ నగర క్రైం ఏడీసీపీగా బాధ్యతలు స్వీకరించిన వి. సురేష్ బాబు

# వైభవంగా కుడార్రై పాశురం


రావులపాలెం : కోనసీమ ముఖద్వారం రావులపాలెంలో ముసలి రామాలయం ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీసీతారామ చంద్రస్వామి ఆలయంలో గురువారం ఆలయ అర్చకులు పి. జనార్ధన కేశవమూర్తి బ్రహ్మత్వంలో "కుడార్రై" పాశురం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా 108 గంగాళాలతో గోదాదేవి అమ్మవార్కి క్షీరాన్నం నివేదన సమర్పించి భక్తులకు ప్రసాదంగా అందించారు. అనంతరం తిరుప్పావై దివ్య ప్రవచనాలతో గోదాదేవి అమ్మవారిని పెండ్లి కుమార్తెగా అలంకరించి, మంగళ హారతులిచ్చారు. ఈ కార్యక్రమానికి పోతంశెట్టి కనికిరెడ్డి పర్యవేక్షణలో కమిటీ సభ్యులు మల్లిడి కోటేశ్వరరెడ్డి, కర్రి చిన తాత, దుళ్ళ వెంకటేశ్వర్లు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నర్సీపట్నం సర్వతోముఖాభివృద్ధే ధ్యేయం

## జన్మభూమి కార్యక్రమంలో మంత్రి అయ్యన్న పాత్రుడుచే ఆస్తుల పంపిణీ

## రాష్ట్రంలో 19 లక్షల మందికి సొంత గృహాలు

నర్సీపట్నం: రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలకు 19 లక్షల ఇళ్ళు నిర్మిస్తున్నట్లు రహదారులు భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. గురువారం నర్సీపట్నంలో పురపాలక సంఘం మండల ప్రజా పరిషత్ సంయుక్తంగా నిర్వహించిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నర్సీపట్నం సర్వతోముఖాభివృద్ధి తన ధ్యేయమని చెబుతూ ఇటీవల కాలంలో చేపట్టి పూర్తి చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టబోయే కార్యక్రమాలను గూర్చి ఆయన ప్రజలకు వివరిం చారు. నర్సీపట్నం మునిసిపాలిటీకి 4643 గృహాలు మంజూర య్యాయని వాటిలో 2151 లబ్ధిదారులకు అది సొంత స్థలంలో ఇల్లు కట్టుకునేందుకు మిగిలినవారికి ప్రభుత్వమే జి ప్లస్ త్రీ ఇళ్ళు నిర్మించి ఇస్తుందని చెప్పారు. త్వరలోనే శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. ఈ ఘటన శివాలయం వద్ద 11 ఎకరాలు, బాపురెడ్డి పాలెం దగ్గర మరో 12 ఎకరాలు కేటాయించినట్లు చెప్పారు. ఇందుకు అనేక దరఖాస్తులు వచ్చాయన్నారు. ఆసుపత్రిని 150 పడకల ఎన్టీఆర్ ప్రాంతీయ ఆసుపత్రిగా అభివృద్ధిపరిచే మన్నారు నెలకు 460 ప్రసవాలు చేస్తూ రాష్ట్రంలోనే మొదటి స్థానం పొందిందన్నారు. మూత్రపిండాల డయాలసిస్, గుండె చికిత్సా విభాగం ఏర్పాటు చేశామన్నారు. ఆయుష్ ఆసుపత్రికి శంకుస్థాపన జరిగిందని ఇక్కడే కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రూ. 2 కోట్లతో ఇండోర్ స్టేడియం, రూ.70 లక్షలతో పెద్ద బొడ్డేపల్లి చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ రూ. కోటి 20 లక్షలతో రావణా పల్లి రిజర్వాయరు చుట్టు వాకింగ్ ట్రాక్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఉత్తర వాహిని వద్ద శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయం అన్నవరం దేవ స్థానం వారి సహాయంతో నిర్మించామని, కోటి రూపాయలతో నిర్మించే కళ్యాణ మండపానికి శంకుస్థాపన చేశామని చెప్పారు. భక్తుల కోసం చెక్ డ్యాము కూడా నిర్మిస్తు న్నట్లు తెలిపారు. నర్సీపట్నానికి రింగురోడ్డు, మున్సిపాలిటీలో దూరంగా ఉన్న వార్డులకు మౌలిక వసతులు రోడ్లు కల్పించేందుకుగాను రూ ఐదు కోట్ల 50 లక్షలు మంజూరు చేశానని ఇటీవలే ముఖ్యమంత్రి ధర్మసాగరం వచ్చినప్పుడు తన కోరిక మేరకు మరో ఐదు కోట్లు మంజూరు చేశారని చెప్పారు. జన్మభూమి కార్యక్రమంలో రాష్ట్రంలో మరో ఐదు 5



లక్షల మందికి పింఛన్లు, అందరికీ రేషన్ కార్డులు మంజూరు చేశామన్నారు. చంద్రన్న బీమా, సాధికారతను గూర్చి వివరించారు. 12వ తేదీన సదరం క్యాంపు, 13వ తేదీన సంక్రాంతి సంబరాలు జరుపుతున్నట్లు వెల్లడించారు, అంతకుముందు మంత్రి మత్స్యకారులకు రూ.63 లక్షల విలువైన 12 వ్యానులు, 9 ఆటోలు, 10 సైకిళ్ళు, అందజేశారు. కాపు కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్, ఎస్సీ కార్పొరేషన్ కుమ్మరి శాలివాహన కార్పోరేషన్‌ల ద్వారా రుణాలు బ్యాంకు లింకేజీ రుణాలు వడ్డీలేని రుణాలు లబ్ధిదారులకు అంద జేశారు. బాలబాలికల నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సమావేశంలో జన్మభూమి ప్రత్యేక అధికారి డీఎఫ్‌వో శేఖర్ బాబు ఆర్డీవో సూర్యారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ సన్యాసిపాత్రుడు, మండలాధ్యక్షులు రమణమ్మ, మండల ప్రత్యేకాధికారి మహాలక్ష్మి, మునిసిపల్ కమిషనర్ జె. సురేంద్ర, డీఎల్పీవో శిరీష రాణి, మత్స్య శాఖ ఏడీ నిర్మల కుమారి, ఐసిడిఎస్ పిఒ కళ తాసిల్దార్ వివి రమణ, ఎంపీడీవో జయ మాధవి, ఆంధ్రా బ్యాంకు మెనేజరు అప్పారావు, కౌన్సిలర్లు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

VIZAG ...ahead

'e' Procurement Tender Notice No.11/2017-18/ SE(WS&S)/EE-II(WS-M)/DB, Dt:10-01-2018

| | 14 Days | |
|---|---|---|
| 1. | Number of works | : 1 No |
| 2. | Value of Works (ECV) | : Rs.16.30 Lakhs |
| 3. | Down Loading Starting Date | : 12-01-2018 @ 02.00 PM |
| 4. | Down Loading End Date | : 29-01-2018 @ 02.00 PM |
| 5. | Last date of submission Bid | : 29-01-2018 @ 03.30 PM |
| 6. | Date of opening Tenders | : 29-01-2018 @ 04.00 PM |

Note:For any other details required in respect of above tender notice, please contact EE-II(WS-M) before applying for tender schedules and visit vsp @ www.apeprocurement.gov.in

Sd/-xxx SE(WS-M)

స్వచ్ఛ ఆంధ్ర | స్వచ్ఛ విశాఖ

స్వచ్ఛ విశాఖ మన లక్ష్యం - స్వచ్ఛ ఆంధ్ర మన గమ్యం

## పరవాడలో సంక్రాంతి సంబరాలు

పరవాడ: మండల కేంద్రమైన పరవాడ జూనియర్ కళాశాలలో గరువారము సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం మండలప్రత్యేక అధికారి బి. విజయ్ ప్రసాద్ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్దానిక సభ్యులు బండారు సత్య నారాయణ మూర్తి హజరు అయ్యారు

అచ్యుతాపురంలో

# ఘనంగా జన్మభూమి-మాఊరు ముగింపు ఉత్సవాలు

**హాజరైన కలెక్టర్, ఎమ్పి,ఎమ్ఎల్ఏ**




అచ్యుతాపురం: జన్మభూమి-మాఊరు ముగింపు కార్యక్రమం సందర్భంగా అచ్యుతాపురం మండల కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పవీణ్ కుమార్, అనకాపల్లి ఎమ్పి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్ఎల్ఏ పంచకర్ల రమేష్‌బాబు పాల్గొన్న ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జన్మభూమి-మాఊరు కార్యక్రమం దేశంలో ఎక్కడాలేని విదంగా మన ఆంధ్ర ప్రదేశ్‌లో జరగడం విశేషం అన్నారు. ప్రభుత్వ ప్రవేశ పెట్టిన కార్యక్రమాలు జిల్లాలో శతశాతం జరుగుతున్నాయా లేదా అని నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు. కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేస్తామన్నారు. ఎన్‌టిఆర్ హౌసింగ్ అర్హులైన పేదలకు ఇస్తున్నామన్నారు. పరిష్కారంకాని సమస్యలు ఏమైనా ఉంటే పరిస్కరిస్తామన్నారు. ఎదురువాడ గ్రామంలో పట్టాలు రాని వారికి పట్టాలు ఇప్పిస్తామన్నారు. స్థానిక సెజ్‌లో పెండింగ్‌లో ఉన్న సమస్యలు త్వరతగతిన పరిష్కరిస్తామన్నారు. బార్క్, సెజ్‌లో పెండింగ్‌లో ఉన్న బకాయిలు పరిష్కరిస్తామన్నారు. విశాఖ-చెన్నై కారిడార్‌లు అభివృద్ధి చేస్తామన్నారు. ఉపాది హామీ పథకంలో భాగంగా రోడ్లు, అంగన్‌వాడీ భవనాలు మంజూరు చేస్తామన్నారు.

అనంతరం ఎమ్పి ముత్తంశెట్టి మాట్లాడుతూ నిరక్షరాస్యత వలనే మహిళలకు ప్రభుత్వం ఎన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా అభివృద్ధి చెందలేకపోతున్నారన్నారు. అమ్మాయి చదువు కుంటే పుట్టినిల్లుతో పాటు మెట్టినిల్లు బాగుంటుందన్నారు. సర్పంచ్ నుండి ఎమ్పి, ఎమ్ఎల్ఏ వరకూ కమిటీ ఏర్పాటు చేసి కమిటీ సిఫార్సు మేరకు అర్హులైన స్థానిక నిరుద్యోగులకు సెజ్‌లో గల పరిశ్రమలలో ఉపాది కల్పించేలా చూడాలని కలెక్టర్‌కు సూచించారు. నిరుద్యోగులకు శిక్షణ నిమిత్తం మొట్ట మొదటి సారిగా ఆంధ్ర ప్రదేశ్‌లో ఎమ్ఎస్ఎమ్ఇ శిక్షణ ద్వారా నిరుద్యోగ

యువతీ యువకులకు ఉపాది కల్పించడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. 175 కోట్లతో ఈ ఎమ్ఎస్ఎమ్ఇ శిక్షణా కేంద్రాన్ని కేంద్ర ప్రభుత్వంతో మంజూరు చేయడం జరిగిందన్నారు.

ఎమ్ఎల్ఏ పంచకర్ల మాట్లాడుతూ సిఎమ్ చంద్రబాబునాయుడు పేదల సంక్షేమంకోసం నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరాలని ఈ జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నా మన్నారు. ఇంత వరకూ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సమస్యలు పరిష్కరించామని మిగిలిన సమస్యలు ఏమైనా ఉంటే ఎమ్పి, జిల్లా కలెక్టర్, ముఖ్య అధికారులు, జిల్లా మంత్రుల సహకారంతో పరిష్కరించి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉండేలా ప్రయత్నం చేస్తామన్నారు. అంతకు ముందు వివిద శాఖల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో పలు సంక్షేమ పథకాల సంభందించి రైతు రథం, నిరుద్యోగులకు కార్లు, టాటా ఎసిలు, సేంద్రీయ ఎరువులతో పండించిన పంటలు, అంగన్ వాడీలు తయారు చేసిన పిండి వంటలను, కలెక్టర్, ఎమ్పి, ఎమ్ఎల్ఏ పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేసారు. ఈ కార్యక్రమంలో ప్రదానంగా విద్యార్దులచే పలు సాంసృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. ఈ సంక్రాంతి సంభంరాల్లో గ్రామీణ క్రీడలైన కబాడీ, వాలీబాల్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేసారు.ఈ కార్యక్రమంలో ఎమ్పిపి చేకురి శ్రీనివాసరాజు, జెడ్పిటిసి జనపరెడ్డి శ్రీనివాసరావు, వైస్ ఎమ్పిపి రాజాన రమేష్ కుమార్, ప్రత్యేక అధికారి మిల్టన్, ఎమ్పిడిఒ బలరాముడు, తాహశీల్దార్ రవికుమార్, ఎఎమ్‌సి చైర్మెన్ దూళి రంగనాయకులు, నియోజకవర్గ స్థాయిలో అధికారులు, నాయకులు ఆయా గ్రామ సర్పంచ్‌లు, ఎమ్పిటిసిలు ప్రజలు పాల్గొన్నారు.

కాగా ఇంత ఆర్భాటంగా జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ లాలం భవాని, ఎమ్ఎల్‌సి పప్పల చలపతిరావు, నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ సుందరపు విజయ్ కుమార్, మాజీ ఎమ్ఎల్ఏ కన్నబాబురాజు హాజరుకాకపోవడంపై పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.



## కదిలిన దివ్య దర్శన యాత్రికులు బస్సు




భీమునిపట్నం : భీమిలి గ్రామదేవత నూకాలమ్మ దేవస్థానం వద్ద ఎండోమెంట్ శాఖ ఇన్ స్పెక్టర్ ఎం.శ్రీదర్ ప్రారంభించారు హిందూ ధర్మ ప్రచారంలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం వారి సహకారంతో ఉచిత దివ్య దర్శనం కోసం భీమిలి నుంచి 200మంది యాత్రికులు బయలు దేరారు.పేద భక్తులు కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముందుగా నూకాలమ్మ ఆలయంలో చౌదరి సత్యరాజు ప్రత్యక పూజలు చేశారు.ఈ సందర్భంగా శ్రీదర్ మాట్లా డుతూ సింహ చలం,అన్నవరం,విజయవాడ ,తిరుపతి ,కాణి పాకం ,శ్రీకాళహస్తి ,అమరావతి ,తదీతర పుణ్య క్షేత్రంములలో ధర్సినం ఉంటుందని చెప్పారు. వీరికి ఉచితంగా ఈ ప్రయాణీకులు కు ప్రయాణ ఖర్చులు భోజనం,షెల్టర్ అన్ని సదుపాయాలు ఉచితంగా ఏర్పాటు చేస్తారన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కాసరపు నాగరాజు,సూపరింటెండెంట్ ఎం .ప్రసాద్, ఇ.ఒ.శేఖర్ బాబు, దివ్య దర్శన యాత్ర ఇన్ చార్జ్‌రాంబాబు, ఆలయపూజారి చౌదరి సత్య రాజు, భీమిలి టీడీపీ జోన్ అద్యక్షులు గంటా నూకరాజు,టి.డి..పి. నాయుకులు మారోజు సత్యప్రసాద్ ఆలయధర్మకర్తలమండలి సభ్యులు, పి.లక్ష్మికుమారి, మట్టా.కొండ ,దాసరి.వేణుగోపాలరావు ,జి.పోలి రాజు, కొక్కిరి అప్పన్న, సిరిగుడి సూర్య నారాయణ, మారోజు. సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖజిల్లాను ప్రగతిపథంలో నడిపిస్తున్నాము

**- అధికారులు పనిచేయకపోతే 1100 టోల్‌ఫ్రీ నెంబరుకు ఫోన్ చేయండి**

**- కలెక్టర్ ప్రవీణ్‌కుమార్**




సబ్బవరం: విశాఖజిల్లాను ప్రగతి పథంలో నడిపిస్తూ ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ స్పష్టం చేశారు. మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం 5వ విడత జన్మభూమి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, మానవ వనరులశాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ విశాఖజిల్లా ప్రగతి పథంలో నడిపిస్తున్నామని 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో జిల్లాలో 36వేల మందికి పింఛన్లు, 26వేల మందికి కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేయడం జరిగింది. అర్హులైన వారందరికి ఎన్టీఆర్ గృహాలు, పెన్షన్‌లు, రేషన్‌కార్డులు, ఇతర అనేక పథకాలు అందించే విధంగా యంత్రాంగం కృషి చేస్తుం దన్నారు. జిల్లాలో జన్మభూమి కార్య క్రమం విజయ వంతమైందని స్పష్టం చేశారు. జన్మభూమిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందలేనివారు దరఖాస్తు చేసుకుంటే అక్కడే ఆన్‌లైన్ చేసి ఫిర్యాదులను వారం రోజులలో పరిష్కారం చేసే విధంగా చర్యలు చేపడతామన్నారు.

మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ జన్మభూమి మా వూరు కార్యక్రమంలో 4విడతలు పూర్తి చేసుకుని 5వవిడత రాష్ట్రవ్యాప్తంగా పండగ వాతావరణంలాగా జరుపుకుంటున్నా మన్నారు. జిల్లా మొత్తం 617386వేల మందికి ప్రజా సమస్యలు పరిష్కరించామన్నారు. జిల్లాలో 25 276 రేషన్‌కార్డులు, రాష్ట్రం మొత్తం మీద 14362 కార్డులు మంజూరు చేశామన్నారు. నియోజకవర్గానికి 2వేలు చొప్పున 30వేలు హౌసింగ్‌లోన్లు ఇచ్చామన్నారు. చంద్రన్న బీమా 1550మంది విశాఖజిల్లాకు ఇచ్చా మన్నారు. జిల్లా రైతులకు 59లక్షలు మంది రైతులకు 24500 కోట్ల రూపాయిలు రుణమాఫీ చేసిందన్నారు.

ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ పెందుర్తి మండల ఓడిఎఫ్‌గా ప్రథమ స్థానంలో వుంది. సబ్బవరం మండలం కూడా ఫిబ్రవరి 21వతేదీ కల్లా ఓడిఎఫ్‌గా తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీలు పైలా జగన్నాధరావు, గేదెల సత్యనారాయణ, పెందుర్తి నియోజకవర్గం ఇన్‌ఛార్జి బండారు అప్పలనాయుడు, ఎంపీపీ రెడ్డి వరలక్ష్మి, కొటాన అప్పారావు, మండలపార్టీ అధ్యక్షుడు మిడతాడ మహలక్ష్మినాయుడు, గండి దేముడు, సబ్బవరపు ముత్యాలనాయుడు, గవర అప్పారావు, దొడ్డి ప్రకాష్, బుచ్చిరాజు, గవర శ్రీనువాసరావు, మడ్డు సూర్య నారా యణ, పల్లా తాతారావు, బొండా సత్యారావు, మొల్లి ముత్యాలు, మండల అన్ని శాఖల అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి క్రీడాపోటీల్లో కొటాన లోవరాజు ప్రతిభ



సబ్బవరం: ఇటీవల హర్యానాలో జరిగిన రాష్ట్రస్థాయి క్రీడాపోటీలో ఎథలిటిక్స్ 100 మీటర్లు రన్నింగ్‌లో గొర్లివానిపాలెం గ్రామానికి చెందిన కొటాన లోవరాజు 3వస్థానంలో ప్రతిభ కనబరిచారు. సబ్బవరం మండలంలోని గొర్లివానిపాలెం గ్రామం నివాసి అయిన లోవరాజు ఎన్ఏడి మహతి కాలేజీలో డిగ్రీ చదివిన విద్యార్థి. హర్యానాలో జరిగిన ఎథిలిటిక్స్ 100 మీటర్లు రన్నింగ్‌లోతృతీయ స్థానం మరియు కాంస్యం పతకం సాధించారు. ఈ ప్రతిభ సాధించిన విద్యార్థిని గొర్లి గోవింద, గొంప రామకృష్ణ, గండి త్రిమూర్తులు, గండి రామకోటి అభినందించారు. మరియు కె.లోవరాజు ఇంటర్నేషనల్ శ్రీలంకలో జరిగే క్రీడాపోటీలకు ఎంపికయ్యారు.

మత్స్యకారులను ఎస్టీలో చేర్చాలంటూ

# పూడిమడక మత్స్యకారుల వినూత్న నిరసన



అచ్యుతాపురం: అత్యంత వెనుకబడి ఉన్న, నిత్యం ప్రాణాలతో పోరాడుతూ సముద్రంలో వేట సాగించే మత్స్యకారులను ఎస్‌టిల్లో చేర్చాలని మత్స్యకార నాయకులు వాసుపల్లి శ్రీనివాసరావు, చేపల శ్రీరాములు డిమాండ్ చేశారు. మత్స్యకారులను ఎస్‌టిల్లో చేర్చాలంటూ పూడిమడక సముద్ర తీరంలో మత్స్య కారులు వీనూతన రీతిలో నిరశన తెలియ జేసారు. దేశంలోని చాలా రాష్ట్రాల్లో మత్స్యకారులు ఎస్టఇ జాబితాలో ఉన్నారని కానీ ఆంధ్ర ప్రదేశ్‌లో మాత్రం బిసిలుగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఆర్ధికంగా, సామాజికపరంగా వెనుకబడి ఉన్న మత్స్యకారులను తక్షణమే ఎస్‌టిల్లో చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గిరిజనులకు సముద్రాన్ని నమ్మకున్న మత్స్య కారులకు తేడా ఏమీ లేదన్నారు. విద్యా, వైద్య, ఆర్ధికంగా వెనకబడి ఉన్న మత్స్యకారులు దుర్భర పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నా రన్నారు. సముద్రంపై వేటకు వెళ్ళే సమయంలో ప్రమాదమ జరిగితే ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోక పోవడంతో మత్స్యకార కుటుంబం రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. మేనుఫెస్టోలో పెట్టిన విధంగా మత్స్య కారులను వెంటనే ఎస్‌టిల్లో చేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో సూరాడ ధనరాజు, ఎరిపల్లి బాను, వాసుపల్లి సత్తిబాబుతో పాటు మత్స్యకారులు పాల్గొన్నారు.

# వర్సిటీ ఆంగ్ల మాధ్యమం పాఠశాలో సంక్రాంతి వేడుకలు

ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు



ఆంధ్రాయూనివర్శిటీ : తెలుగు ప్రజలు సంసృతి, సాంప్ర దాయాలను తెలియజేసే విధంగా సంక్రాంతి వేడుకలను ఏయూ ఆంగ్ల మాధ్యమం పాఠశాలలో నిర్వహించారు. రంగ వల్లులు, గొబ్బెమ్మలు, డూడూ బసవన్నల నాట్యాలు, చిన్నారులు నృత్యా లతో పల్లెవాతావరణాన్ని పట్టణంలో ప్రతి బింబింపచేశారు. కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ ఆచార్య బి.ప్రసాద రావు నిర్వహించారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు సతీమణి శ్రీమతి లక్ష్మి, ఎంపీ కె.హరి బాబు సతీమణి శ్రీమతి జయశ్రీలు, ఆచార్య సి.కళావతిలు కార్యక్రమానికి అతిధులుగా హాజరయ్యారు.

పట్టణంలో నివశించే వారికి గ్రామీణ వాతావరణం, పండుగుల ప్రాశస్త్యం, మన సంసృతిని తెలియజేసే విధంగా ఈ కార్యక్రమం నిలచిందని అతిధులు అన్నారు. విద్యార్థులు తీర్చిదిద్దిన రంగవల్లులను తిలకించారు. విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది, పెద్దసంఖ్యలో విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణలో పాల్గొన్నారు.

# చెత్తరహిత నగరంగా విశాఖి

**- నగరంతోబాటు బీచ్‌ను పరిశుభ్రంగా ఉంచండి - కమిషనర్ హరినారాయణన్**



విశాఖపట్నం : విశాఖనగరంతో బాటు బీచ్‌ను చెత్తరహితంగా ఉంచాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. ఏ.పి పొల్యుషన్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో క్లీన్ ఇండియా-గ్రీన్‌ఇండియా ర్యాలీ, బీచ్ క్లీనింగ్ కార్యాక్రమాలలో గురువారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెత్త ఏరి వేయకుండా - చెత్త వేయకుండా ఉండేలా మార్పు రావాలని అభిల షించారు. స్వచ్ఛ భారత్ మిషన్ - స్వచ్ఛ సర్వేక్షణ్ 2017 లో మూడవ స్ధానం 2018 స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఉత్తమస్ధానం సాధించడానికి అన్ని చర్యలు తీసుకోన్నట్లు వివరించారు. స్వచ్ఛతతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యపడుతుందని పేర్కొన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రజారోగ్యశాఖ డంపర్‌బిన్లు, తడి-పొడి చెత్త డబ్బాలను నగరంలోని అన్ని ప్రాంతాలలో ఏర్పాటు చేసినందున చెత్తను వాటిలో వేయాలని కోరారు. ప్రజలను అన్ని విధాలుగా చైతన్యవంతం చేశారని, అన్ని ప్రసార, ప్రచార మాధ్యమాలను వినియోగించినట్లు వెల్లడించారు.

స్టేటస్టికల్ అడ్వయిజర్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ అండ్ క్లయిమేటిక్ ఛెంజ్ జాన్సన్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో పరిశీల నకు వచ్చానని, తెలంగాణాలో పరిశీలన పూర్తయిందని పేర్కొన్నారు. గురువారం ఆర్.కె.బీచ్‌లో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఏ.పి.పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అటవీశాఖ, పోలీసు శాఖ, గ్రీన్ కార్ప్స్, ప్రజారోగ్యశాఖలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన గ్రీన్ ర్యాలీ, బీచ్ క్లీనింగ్ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలు నాటడం, బీచ్ క్లీనింగ్ ప్రాధాన్యతలుగా పేర్కొన్నారు. విశాఖనగరం పరిశుభ్రతతో భేష్‌గా ఉందని, మరిన్ని ఉత్తమ ర్యాంకులు సాధించాలని అభిలషించారు.

కార్యక్రమంలో జోనల్ కమిషనర్ భాస్కరరావు, సి.యం ఓ.హెచ్ డా.ఏ.హుఏమంత్, జోనల్ కమిషనర్లు పి.నల్లనయ్య, వి.చక్రధరరావు, ఏ.యం.ఓ.హెచ్‌లు డా.సుధాకర్, డా.లక్ష్మితులసి, అటవీశాఖ అధికారులు, సిబ్బంది, పోలీసు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## వైజాగ్‌లో బిగ్‌బాస్కెట్ అరుదైన రికార్డు

విశాఖపట్నం: భారతదేశంలో అతిపెద్ద ఆన్‌లైన్ సూపర్ మార్కెట్-బిగ్ బాస్కెట్, 2 సంవత్సరాల కంటే తక్కువ కాల వ్యవధిలో వైజాగ్ నందు 83000 మంది ఖాతాదారులను సంపాదిం చింది. సంస్థ యొక్క అత్యున్నతమైన 5 టైర్-11 మార్కెట్ లలో వైజాగ్ ఒకటిగా నిలిచింది. మిగిలిన నగరాలు చండీఘడ్, లక్నో, కాన్పూర్, పాట్నా, సూరత్ ఉత్తమ నాణ్యత కలిగిన, తాజా ఉత్పత్తులను సరసమైన ధరలలో విస్త్రత శ్రేణి వస్తువులన్నింటిని ఒకే చోట సౌకర్యంగా అందించే ఆన్‌లైన్ షాపింగ్ బిగ్‌బాస్కెట్, సరకులను ఖాతాదారుల ఇంటి ముంగిటి వద్దనే సకాలంలో అందిస్తుంది. సంస్థకు దేశవ్యాప్తంగా సుమారు 6 మిలియన్ల ఖాతాదారులను కలిగి, ప్రస్తుతం ప్రతిరోజు 50,000 ఆర్డర్లు అందుకుంటుంది.

ఈ సందర్భంగా పల్లవి పల్కర్, నేషనల్ హెడ్, టైర్-11 విస్తరణ, బిగ్ బాస్కట్ వారు మాట్లాడుతూ వైజాగ్‌లో 83000 ఖాతా దారులను అధిగమించినదని, మా ఇతర టైర్-11 నగరాల మాదిరిగానే విశాఖ నుండి కూడా అత్యధిక స్పందన లభించిందని అన్నారు. ఖాతాదారుల వృద్ధి నెలవారీ 10శాతం నుండి 15శాతం పెరుగుతుందన్నారు. సరాసరి బాస్కెట్ విలువ రూ.1100/- ఉంటుందని, నెలకు రెండుసార్లుకు పైగా షాపింగ్ ఆర్డరు చేస్తున్నారని పేర్కొన్నారు.

బిగ్‌బాస్కెట్ ముఖ్య కార్యనిర్వహణాధికారి హరిమీనన్ మాట్లా డుతూ అన్ని రకాల గృహోపకరణములు, సరకులకు గమ్య స్థానమైన బిగ్‌బాస్కెట్‌కు ఇది మరొక కలికితురాయి అన్నారు.

## రోడ్లు, బహిరంగ ప్రదేశాలు, పార్కులలో భోగిమంటలు వేయవద్దు

- కమిషనర్ హరినారాయణన్

విశాఖపట్నం : భోగి పండగ సందర్భంగా రోడ్లు, బహిరంగ ప్రదేశాలు, పార్కులలో మంటలు వేసి పాడుచేయవద్దని కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. భోగిమంటలు వేసి రోడ్లను, పార్కులను పాడు చేస్తే కఠిన చర్యలు తీసుకొంటారని తెలిపారు. నిర్దేశించిన కమ్యూనిటీ స్థలాలలోనే నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రజలు సహకరించాలని, స్వచ్ఛత పాటించాలని విజ్ఞప్తి చేశారు.


पी डी आई एल PDIL

**ప్రాజెక్ట్స్ & డెవలప్‌మెంట్ ఇండియా లిమిటెడ్**
(భారత ప్రభుత్వ ఆధీన సంస్థ)
పిడిఐఎల్ భవన్, ఎ-14, సెక్టారు-1, నొయిడా 201301
సిఐఎన్ నెం. యు 74140 యుపి 1978 జిఓ ఐ028629
వెబ్‌సైట్: www.pdilin.com (ప్రకటన నెం. హెచ్‌ఆర్/71/18/01)

ఎరువులు & అనుబంధ రసాయనాలు, చమురు & వాము, విద్యుత్తు, పెట్రో కెమికల్, మౌళిక వసతులు తదితర రంగములలో ప్రముఖ డిజైన్ ఇంజనీరింగ్ & కన్సల్టెన్సీ సంస్థ, ఒక మినీ రత్న విభాగము-1 పిఎస్‌యు, పిడిఐఎల్ మెకానికల్, ఇన్‌స్ట్రామెంటేషన్, సివిల్, ఎలక్ట్రికల్, ప్రాసెస్, సేఫ్టీ, ఎస్ఎస్‌పి ల్యాబ్ మరియు ఇతర విభాగాదలలో ఇంజనీర్లు మరియు డిప్లొమా హోల్డర్ల ఉద్యోగాల కొరకు పిడిఐఎల్ యొక్క వెబ్‌సైట్: www.pdilin.com లో పేర్కొన్న విధంగా భారత దేశవ్యాప్తంగా ప్రాజెక్టు ప్రదేశములు & అవసరానుసారం భారత దేశవ్యాప్తంగా ఉన్న ఏదేని పిడిఐఎల్ కార్యాలయాలు/సైట్లలో ఉద్యోగాలు భర్తీకై దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.

**వాక్ ఇన్ ఇంటర్వ్యూ**

**తేది: 03.02.2018 & 04.02.2018 (నొయిడా)**
**మరియు 11.02.2018 (వడోదర)**
**రిపోర్టింగ్ సమయం: ఉదయం 9.30 మూడు సంవత్సరాల పూర్తి కాంట్రాక్టు ప్రాతిపదికన**

ప్రకటన యొక్క పూర్తి వివరాలు మరియు దరఖాస్తుల ఆన్‌లైను సమర్పణకై దయచేసి పిడిఐఎల్ యొక్క వెబ్‌సైట్: www.pdilin.com లో కెరీర్స్ సెక్షనుకు లాగాన్ అవ్వండి.
davp 02105/11/0022/1718

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## కోడిపందాలు ఆడుతున్నవారిపై పోలీసులు దాడి

అచ్యుతాపురం: కోడిపందాలపై దాడులు నిర్వహించి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ దీనబంధు తెలిపారు. గురువారం మండల కేంద్రమైన అచ్యుతాపురానికి కూతవేటు దూరంలో ఉన్న పూడి ఆర్&ఆర్ కాలనీలో కోడిపందాలు జరుగుతున్నట్లు అందిన సమాచారం మేరకు కోడి పందాల ఆడుతున్నవారిపై దాడి చేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తిసుకొని వారి నుండి 5 కోళ్లను, రూ॥13,600ల నగదును స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసామన్నారు. ఎవరైనా కోడిపందాలు, గుల్లాట బల్లలు, అశ్లీల నృత్యాలు నిర్వహిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. కాగా రెండు రోజుల ముందే ఈ కాలనీ ప్రక్కన ఉన్న గొర్లె దర్మవరంలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకూడదని ప్రజలకు పోలీసులు అవగాహన కార్యక్రమాలు చేపట్టినా ఇక్కడ కోడిపందాలు నిర్వహించడం గమనార్హం.

## ప్రశాంతి పాలిటెక్నిక్‌లో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

అచ్యుతాపురం: స్థానిక ప్రశాంతి పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాలలో గురువారం నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సంబరాలలో విద్యార్ధిని, విద్యార్ధులు సాంప్రదాయ వస్త్రాలు ధరించి బోగి మంటల వెచ్చదనం, హరిదాసు పాటలు, రంగ వళ్ళికలు, ఉట్టికొట్టుట, పిండి వంటలు వండి, శ్రీకృష్ణుడి వేషదారణలో, గాలిపటాలు ఎగురవేసి సందడి చేసారు. కళాశాల చైర్మెన్ దర్మిరెడ్డి ప్రసాద్‌తో కలిసి విద్యార్ధులు కోలాటాలతో కళాశాల ఆవరణ అంతా సంక్రాంతి శోభ చోటుచేసుకుంది. ఈ సందర్భంగా చైర్మెన్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం జీవనంలో సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార్య వ్యవహారాలు, పండుగలు మరచిపోతున్న తరుణంలో విద్యార్ధులకు సంక్రాంతి పండగ గొప్పతనం తెలియజేయాలని ముందస్తుగా కళాశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహించామన్నారు. ఈ సంబరాలలో ఎంతో ఆనందంగా విద్యార్థులు పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని చైర్మెన్ అన్నారు. ఈ సంబరాలలో కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసరావుతో పాటు కళాశాల అద్యాపకులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.



### సంక్రాంతి పండుగ సందర్భంగా
# పేదలకు చీరల పంపిణీ



విశాఖపట్నం: 39వవార్డు తెన్నేటినగర్‌లో గురువారం తెలుగుదేశం పార్టీ విశాఖ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి సనపల రంగారావు ఆధ్వర్యంలో పేద మహిళలకు సంక్రాంతి పండుగ సందర్భంగా ఉచిత చీరల పంపిణీ పాండురంగారావు చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా పాండురంగారావు మాట్లాడుతూ పేద ప్రజల కోసం చంద్రబాబునాయుడు అనేక సంక్షేమ పధకాలు ప్రవేశపెట్టి పండుగలకు ఉచిత కానుకలు పంపిణీ చేసిన ఘనత టీడీపీకే దక్కింది. మరి నేడు ఈ వార్డులో పేదలకు పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించుకోవాలని శుభాకాంక్షలు తెలియజేస్తూ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర తెలుగు యువత కార్యదర్శి మూల రాము, ఆర్గనైజింగ్ సెక్రటరీ పేడాడ సత్యన్నారాయణ, మహిళా ఉపాధ్యక్షురాలు పప్పల రామరాజ్యం, మహిళా నాయకులు పప్పల నందకుమారి, సుశీల, పైడికృష్ణ, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## వ్యాపార సంస్థను దైవంగా భావించాలి

**- సబ్సిడీ రుణాలు సద్వినియోగం చేసుకోవాలి - ఎమ్మెల్యే వాసుపల్లి**



విశాఖపట్నం: మన కుటుంబానికి అన్నంపెట్టే వ్యాపార సంస్థను దైవంగా భావించి పనిచేయాలని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ రుణ లబ్ధిదారులకు సూచించారు. జిల్లా పరిషత్‌దరి, అంకోశా సమావేశ మందిరంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు భారీగా సబ్సిడీ రుణాలు అందించే కార్యక్రమం జరిగింది. ప్రభుత్వం అందిస్తోన్న సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకొని మరో పదిమందికి జీవనోపాధి కల్పించాలన్నారు. 190 యూనిట్లుకు మూడు కోట్ల రూపాయలకు పైగా సబ్సిడీ రుణాలు అందించారు. ఒక ఇన్నోవా కారు, ఐదు ఆటోలను లబ్ధిదారులకు అందించారు. రుణ బకాయిలను సకాలంలో బ్యాంకులకు కట్టి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడి శ్రీనివాస్, ఏపిడి నాగమణి, జెడ్‌సి చక్రధర్, గోడి నర్సింహాచారి, బొట్టా పరదేశియాదవ్, యర్రబెల్లి ప్రభాకరరావు, డొకర రమణ, కేదారి లక్ష్మి, బెహరా వెంకటరత్నం, కొల్లి సింహాచలం, వినయ్, విల్లూరి చక్రవర్తి, బుచ్చా రామారెడ్డి, బాపూ ఆనంద్, గనగళ్ల రామరాజు, దానేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ పార్టీకి పూర్వవైభవం తీసుకువస్తాను

**ఎస్.కోట మాజీ శాసనసభ్యుడు కుంభా రవిబాబు**



విశాఖపట్నం : విశాఖ జిల్లా అరకు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కుంబా రవి బాబు తిరిగి వైఎస్సార్సీపీలో జాయిన్ అయిన సందర్భంగా ఈరోజు అరకు వచ్చారు. స్థానికంగా ఉన్న వైయస్సార్ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి కార్యకర్తలతో సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అరకులోయలో ఎస్ఆర్సీపీకి పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు కృషి చేస్తానన్నారు. గిరిజన ప్రజలు నమ్మకంగా ఓటు వేసినా నాయకులు వారిని వంచించి పార్టీ ఫిరాయించారనీ ప్రస్తుతం వై యస్ ఆర్సీపీ ఈ స్థాయి లో ఉండటానికి తాను గతం లో ఎంతో కృషి చేశారని అయితే దురదృష్టవశాత్తు ఎన్నికల లో తనకు పార్టీ టికెట్టు పొంద లేకపోవడంతో, పార్టీకి దూరంగా ఉన్నావని ప్రస్తుతం అధిష్టానం పార్టీ పటిష్టపరిచే బాధ్యత అప్పగించడంతో మునుపటి కన్నా పార్టీని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లేందుకు కృషి చేస్తామని రవి బాబు అన్నారు రాష్ట్ర అధికార, రాజకీయ వ్యవస్థలు పూర్తిస్థాయి లో పెడ ద్రోవ పెట్టాయని, గిరిజనులకు సాధికారతా, సహాయ సపకారాలు అందిస్తూ, వారిని అభివృద్ధి పథంలో నడిపే సత్తా జగన్ కు మాత్రమే ఉన్నట్టు తాము బలంగా, ఈ విషయమై నమ్ముతున్నామని అందుకే తిరిగి వైయస్ఆర్ సీపీలో అడుగుపెట్టాలని అన్నివర్గాల కార్యకర్తలతో తరచుగా సమావేశమైన అనంతరం నిర్ణయం తీసుకున్నామని ఆయన అన్నారు. ఇకపై అనుకూల తరచుగా సభలు సమావేశాలు నిర్వహిస్తామని అన్ని వర్గాల కార్యకర్తలను ఒక్కతాటిపై కి తెస్తామని వివరించారు.వీరితో పాటు యల్బిబాస్కరరావు. అరకు డుంబరిగుడ మండలాల వైయస్సార్ పార్టీ నాయకులు వైయస్సార్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరము కోసమే జన్మభూమి-మావూరు

### పరవాడ జన్మభూమిలో బండారు

పరవాడ: ప్రణాళికాపరమైన పాలన ద్వారాపేదప్రజలకలలునునెరవేర్చటమే తెలుగుదేశం పార్టి ద్యేయమని పెందుర్తి శాసన సభ్యులు బండారుసత్యనారాయణమూర్తి అన్నారు. గురువారము పరవాడలో నిర్వహించిన జన్మభూమి మావూరు కార్యక్రమానికి బండారుసత్యనారాయణమూర్తిముఖ్యఅతిథిగాపోల్గొనిమాట్లాడారు. సమస్యలు పరిష్కరముకోసమే జన్మభూమి మావూరు కార్యక్రమంచేపడుతుందని అన్నారు.అనంతరముపలువురులబ్దిదారులుకు రేషన్ కార్డులు, పించన్లు, విద్యార్ధులుకు స్కాలర్ షిఫ్‌లుతోపాటు చంద్రన్న కానుకులు పంపిణీచేసారు. ఈకార్యక్రమంలోపరవాడఎంపిపి మాసవరపుఅప్పలనాయుడు, జిల్లాప్రాదేశిక సభ్యులుపైలజగన్నాధరావు, సర్పంచ్ చుక్కరామునాయుడు, ఎంపిటిసిసభ్యులుపైలశ్రీనువాసురావు, సిరపురపు అప్పలనాయుడు, మాజిఎంపిపిమాధంశెట్టినీలబాబు, చింతకాయల ముత్యాలు, పైలరామచంద్రరావు,జన్మభూమికమిటి మెంబర్ రెడ్డిశ్రీనువాసురావు, ఎంపిడిఒకరుణాకుమారి,తహశీల్దార్ మల్లేశ్వరావు,హేమసుందర్ ,వెలుగుఎపిఒరంగారావు తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పండగ - రుణాల జాతర

**- జన్మభూమి మెగా రుణమేళాల్లో రూ.194.86 కోట్ల రుణాలు, సహాయం పంపిణీ**

**- జిల్లా కేంద్రంలోనే రూ.20.85 కోట్ల రుణాలు అందజేత : చంద్రన్న రుణం తీర్చుకుంటాం : పథకాల లబ్దిదారులు**

విజయనగరం : ఐదోవిడత జన్మభూమి జిల్లాలో ఘనంగా ముగిసింది. చివరిరోజైన గురువారం జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలు, జిల్లా కేంద్రంలో పండగ వాతావరణంలో కార్యక్రమాలు జరిగాయి. ప్రభుత్వ పథకాల లబ్దిదారులకు బ్యాంకుల సహకారంతో రుణాలు, యూనిట్లు అందజేయడం, వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఆర్థికసహాయం అందజేయడం, సంక్రాంతి సందర్భంగా మహిళలకు తెలుగు వంటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా జరిగిన మెగా రుణమేళాల్లో 1.25 లక్షల మంది లబ్దిదారులకు రూ.194.80 కోట్ల మేర రుణాలు, పలు సంక్షేమ పథకాల మంజూరు పత్రాలు, చెక్కులు రాష్ట్ర మంత్రి ఆర్.వి.సుజయ్‌కృష్ణ రంగారావు, జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్, జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి పలువురు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొని అందజేశారు. జిల్లా కేంద్రంలోని అయోధ్య మైదానంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి మెగా రుణమేళాలో రూ.20.85 కోట్ల విలువైన పథకాలు, యూనిట్లను 46,271 మందికి లబ్దిచేకూర్చేలా అందజేశారు. మండల స్థాయిల్లో 79,232 మందికి లబ్దిచేకూర్చేలా రూ.174.01 కోట్ల రుణాలు, సంక్షేమ పథకాలు, యూనిట్లను వివిధ ప్రభుత్వ సంస్థలు, సంక్షేమశాఖల ఆధ్వర్యంలో అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని అయోధ్య మైదానంలో ఏర్పాటైన కార్యక్రమంలో పలువురు లబ్దిదారులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు చేపట్టిన పథకాలు తమకు కొత్త జీవితాన్నిచ్చాయన్నారు. తన భర్త గంటా కృష్ణ మృతి చెందడంతో చంద్రన్నబీమా పథకంలో రూ.5 లక్షలు సహాయం పొందిన మహిళ హేమలత మాట్లాడుతూ భర్త మృతితో తను, తన పిల్లల జీవితం అగమ్యగోచరంగా తయారైన పరిస్థితిలో చంద్రన్నబీమా ద్వారా తన కుటుంబానికి అండగా నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును తాను జీవితాంతం గుర్తుంచుకొంటానని, చంద్రన్న రుణం తీర్చుకుంటానని తెలిపింది. ఏ.పి.బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా చాణక్య పథకం కింద ఆర్థికసహాయం పొందిన మురళీ శంకర్ కూడా ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబుకు, రాష్ట్ర ప్రభుత్వానికి తన కృతజ్ఞతలు తెలిపారు. పేద బ్రాహ్మణులకు యీ పథకం ద్వారా బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా సహాయం అందించడం వల్లే తన లాంటి బ్రాహ్మణ కుటుంబాలకు ఆర్థిక ఆసరా లభిస్తోందన్నారు.

**కొత్త రుచులకే బహుమతులు - వంటల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు**

జిల్లా కేంద్రంలోని అయోధ్య మైదానంలో గురువారం మెగా రుణమేళాలో భాగంగా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మా పంటలు - మా వంటలు పేరుతో నిర్వహించిన తెలుగు వంటల పోటీలకు మహిళల నుండి మంచి స్పందన వచ్చింది. పలువురు మహిళలు సంప్రదాయ వంటకాలకే కొన్ని అదనపు పదార్థాలు జోడించి తయారు చేసిన ఆహార పదార్థాలకు బహుమతులు లభించాయి. దాదాపు 42 మంది మూడు విభాగాల్లో జరిగిన యీ పోటీల్లో పాల్గొని తమ వంటకాలను ప్రదర్శించారు. ప్రథమ బహుమతి పొందని వారికి రూ.2000, ద్వితీయ బహుమతిగా రూ.1500, తృతీయ బహుమతిగా రూ.1000 నగదు బహుమతిని జిల్లా మంత్రి ఆర్.వి.సుజయ్‌కృష్ణ రంగారావు చేతుల మీదుగా అందజేశారు.

అల్పాహారం విభాగంలో మునగాకు ఇడ్లీ, కేబేజీ చట్నీతో ప్రథమ బహుమతిని బి.లక్ష్మి సాధించగా, ధోక్లా అనే వంటకాన్ని రూపొందించి కె.కళావతి ద్వితీయ, ఆకుకూర వడను తయారు చేసిన ఎం.హైమవతి తృతీయ బహుమతిని గెలుచుకున్నారు. భోజన విభాగంలో కార్న్ రైస్, బీట్‌రూట్ రసం తయారు చేసిన ఎస్.శశికళ ప్రథమ బహుమతిని, మునగాకు తెలకపిండి రూపొందించిన బి.బాలశ్రీదేవి ద్వితీయ, చికెన్ కొత్తిమీర రూపొందించిన ఆర్.అప్పలకొండమ్మ తృతీయ బహుమతిని గెలుచుకున్నారు. స్వీట్స్ విభాగంలో రాగి కేక్, మిల్క్స్ తయారుచేసిన కె.సత్యవతి ప్రథమ, నువ్వుల అరిశెలు తయారుచేసిన డెంకాడకు చెందిన ఆర్.పైడిరాజు ద్వితీయ, చంద్రకాంతలు తయారుచేసిన కె.ప్రమీల తృతీయ బహుమతి సాధించారు. జిల్లా పర్యాటక అధికారి ఎస్.డి.అనిత ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించారు. మంత్రి సుజయ్‌కృష్ణ, జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ తదితరులు కొన్ని వంటల రుచులు పరిశీలించి పాల్గొన్న మహిళలను అభినందించారు.

## సరస్వతి విద్యావిహార్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

కంచరపాలెం : స్థానిక జీవీఎంసీ 42 వార్డు గౌరీనగర్ సరస్వతి విద్యా విహార్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ..

కళాశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు కళాశాల ఆవరణలో సందడి చేశారు. హరిదాసు పాటలు, భోగిమంటల వెలుగులు, ముచ్చట గొలిపే గొబ్బెమ్మలు, ముత్యాల ముగ్గులు, రంగురంగుల గాలిపటాలు ఆకట్టుకున్నాయి. దీంతో ముందస్తుగా కళాశాలకు సంక్రాంతి పండగ వచ్చినట్లయింది. కార్యక్రమంలో ప్రిన్సిపల్, సుంకర శ్రీనివాసరావు అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

DISTANCE EDUCATION
B.a., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc., All Groups
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414, 99666 99633

DSC + TET
SGT - & S A Social
Group IV & Group
VRO - VRA
క్లాసులు ప్రారంభమయినవి
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414, 99666 99633

## అంబరంగా ప్రారంభమైన ప్రపంచ గురుపూజ మహోత్సవములు

సింహాచలం : సింహాచలం పుష్కరిణి మార్గంలో గల నృసింహసదన లో మాస్టర్ పార్వతీ కుమార్ అద్వర్యం లో 57 వ అంతర్జాతీయ గురు పూజ మహోత్సవములు నేడు ఆరంభమైనాయి.

ఈ గురు పూజా మహోత్సవములు మూడు రోజులు పాటు జరగ నున్నాయి ఈ పూజా మహోత్సవం లో వివిద దేశాలు కు చెందిన ఫారిన్ భక్తులు అధిక సంఖ్యలో హాజరు అయ్యారు వీరితో పాటుగా మన దేశం లోని వివిద రాష్ట్రాలు మరియు ఆంధ్ర లో వివిద జిల్లాలకు చెందిన భక్తుల పాల్గున్నారు .గురు పూజలు జరుగు మూడు రోజులూ అక్షర అభ్యసములు ,వుపనైనాలు ,కుంకుమ పూజలు మొదలైన కార్యక్రమం ల జరుపుతారు ,ఇక్కడకు విచ్చేసిన భక్తులకు వసతి ,ఆహారం ఏర్పాట్లు జగద్గురు పీఠం వారి ఎర్పాట్లు చేశారు .మొదటి రోజు కార్యక్రమం లో గోదా దేవి కళ్యాణం పుస్తకం ఆవిష్కరణ అతిధిలు సమక్షంలో జరిగింది ఈ గురు పూజా మ త్సవం లో ప్రధాన ఆకర్షణగా ఫారినేర్స్ మన సాంప్రదాయం లో చీర కట్టుకొని కుంకుమ బొట్టు పువ్వులు పెట్టుకొని ,మగ వారి పంచె కట్టుకుని పూజలలో పాల్గొని వీధులలో కలియ తిరుగు తూ ప్రేత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు

### జన్మభూమి-మా ఊరు

**తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు ఎంవివిఎస్. ప్రసాదు**

కొయ్యూరు: మండల కేంద్రంలో రాజేంద్రపాలెంలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమానికి కెజిబివి గర్ల్స్ హైస్కూల్ విద్యార్థినులు ముగ్గులతో స్వాగతం పలికారు. సర్పంచ్ గోకిలి కృష్ణకుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ అభివృద్ధి జరిగింది అంటే చంద్రబాబు పాలనలోనే అని అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు ఎంవివిఎస్.ప్రసాదు మాట్లాడుతూ పాడేరు ఏజెన్సీ ప్రాంతంలో సిసిరోడ్లు, బిటిరోడ్లు, తాగునీరు, సాగునీరు కల్పించి గిరిజన ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నది కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని అన్నారు. కొత్త కొత్త పథకాలు ప్రవేశపెట్టి గిరిజనులను ఆదుకుంటున్నారన్నారు. ఎంపీపీ సత్యనారాయణ మాట్లాడుతూ చంద్రన్న బీమా గతంలో రూ.30వేలు ఇస్తే దానిని రెండు లక్షలకు పెంచి, చనిపోయిన కుటుంబాల్ని ఆదుకుంటున్నారన్నారు.

జెడ్పీటీసీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోబీజేపీ నాయకులు లోకుల గాంధీ, సుబ్రహ్మణ్యం, జన్మభూమి కమిటీలు,మండల స్పెషలాఫీసరు పార్వతమ్మ, తహశీల్దారు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి, గాజువాక వారి కోర్టులో**

**O.S.168/16**

**Between**
**చీకటి అప్పారావు ...వాది**
**మరియు**
**(1) బుద్ధ ఉమాశంకర్**
**(2) కాండ్రేగుల నాగేశ్వరరావు ...ప్రతివాదులు**

**దావా నోటీసు**

**To,**
**బుద్ధా ఉమాశంకర్,**
**S/o. రామదాసునాయుడు, 53 సం॥ సుమారు,**
**D.No.31-30-216/1, లక్ష్మీపురం కాలనీ, ...1వ ప్రతివాది**
**కూర్మన్నపాలెం, విశాఖపట్నం.**

పై నెంబరు గల దావా, వాది పై కోర్టులో మీ పై వేసియున్నారు. సదరు దావాలో 1వ ప్రతివాదియైన మీరు **30-01-2018వతేదీ ఉదయం గం॥ 10.30ని॥లకు** స్వయముగా గాని లేదా సరియైన భోగట్టా ఇచ్చిన వకీలు గారి ద్వారా గాని హాజరుకావలయును. లేనియెడల సదరు దావా మీ పరోక్షమందు తీర్మానించడమగునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

**ఇట్లు**
**A. తులసీ రమేష్**
**B.Sc, BL**
**Advocate**
**M.I.G-I/43,**
**గుల్లలపాలెం**
**మల్కాపురం (P.O)**
**విశాఖపట్నం-11**
**సెల్ నెం:9848137968**

**IN THE HONORABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**

**I.A.2077/2017 and IA 2078/2017 IN OS 1639/2007**

**Between:**
**The Tahsildar,**
**Visakhapatnam (Rural),**
**Visakhapatnam ...Petitioner/Defendant**
**And:**
**Danthuluri Venkata Raghava Raju,**
**S/o.Late Venkata Konda Raju,**
**R/o.Seethammapeta,**
**Visakhapatnam. ...Respondent/Plaintiff**
**To,**
**Danthuluri Venkata Raghava Raju,**
**S/o.Late Venkata Konda Raju,**
**R/o.Seethammapeta,**
**Visakhapatnam.**

**NOTICE**

Please take notice that the above two interlocutory Applications stands posted to **31-01-2018** for you notice. You are to appear before the Honorable Court on that day by **10.30 AM** in person or through your counsel, failing which the matter will be decided exparte in your absence.

**GOVERNMENT PLEADR**

# నేటి నుంచి రాజమహేంద్రవరంలో టీచర్ ఒలింపిక్స్

## యుటిఫ్ డైరీ, క్యాలండర్ ఆవిష్కరణ




కాకినాడః ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వాదినం పురస్కరించుకొని 12, 13 తేదిలలో 'టీచర్స్ ఒలింపిక్స్ -2018' రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు యుటిఫ్ జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు డి.వి. రాఘవులు, టి. కామేశ్వరరావులు తెలిపారు. బుధవారం స్థానిక యుటిఫ్ కార్యాయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ పురుషులకు, మహిళలకు, క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, త్రోబాల్, షటిల్, క్యారమ్స్, చెస్, అథ్లెటిక్స్ వంటి వివిధ రకాల క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం తూర్పు గోదావరి జిల్లా యుటిఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులుజోగా అప్పారావు,జిల్లా బాద్యులు టివిజిజిఆర్ఆర్ చక్రవర్తి, ఎస్. జ్యోతి, ఎంఆర్‌సి మోహన్, సిహెచ్‌వి. రమణ, పి.సురేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రిపబ్లిక్ డే ఏర్పాట్లపై సమీక్ష

యానాం : భారత గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై వివిధ శాఖాధికారులతో పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వర రావు సమీక్షా సమావేశం నిర్వహించారు. గురువారం సాయంత్రం వివిధ శాఖాధికారులతో గణతంత్ర దినోత్సవ సందర్భంగా తీసుకోవాల్సిన పలు అంశాలపైన, ఏర్పాట్లపైన ఆయా శాఖాధికారులతో చర్చించారు. ఈ నెల 26న స్థానిక జిఎంసి బాలయోగి క్రీడామైదానంలో ఏర్పాట్లపై సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ జి. గౌరీ సరోజిని, ప్రభుత్వాసుపత్రి డీడీ ఎంవివిఎస్ ప్రసాద్, పిడబ్ల్యుడి ఈఈ రామదాసు, వ్యవసాయ శాఖ డీడీ శివశంకర మురుగన్, విద్యా శాఖాధికారి కాలే సాయినాథ్, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్, నవోదయ ప్రిన్సిపాల్స్, పలు శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇగ్నో కోర్సులలో అభ్యర్థులకు పూర్తి ఫీజు రాయితీ

- జనవరి 2018 సెషన్‌లో చేరే వారికి ఈ సదుపాయం
- సర్టిఫికేట్, డిప్లొమా, డిగ్రీ కోర్సులవారికి మాత్రమే
- అడ్మిషన్స్‌కు ఆఖరు తేదీ 31 జనవరి, 2018

విశాఖపట్నంః ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) జనవరి 2018 సెషన్ లో తమ కోర్సులలో చేరే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకి పూర్తి ఫీజు రాయితీ పథకాన్ని ప్రకటించినట్లు ప్రాంతీయ సంచాలకులు డా. ఎస్. రాజారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇదివరకు ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ పథకానికి ఇది కొనసాగింపు. ఇగ్నో అందించే అన్ని సర్టిఫికేట్, డిప్లొమా, డిగ్రీ మరియు పరిశోధన కోర్సులకు జనవరి 2018 సెషన్లో చేరే విద్యార్థులకి ఈ రాయితీ వర్తిస్తుంది. ఈ విధానంలో ఇగ్నో కోర్సులలో ఫీజు రాయితీ పొందాలనుకునే ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు విశాఖపట్నం లోని ప్రాంతీయ కేంద్రం లో గానీ వివిధ పట్టణాలలో ఉన్న ఇగ్నో అధ్యయన కేంద్రాలలో గానీ అప్లికేషన్ స్వయంగా అందజేయవచ్చు. అడ్మిషన్ ఫారం ఇగ్నో వెబ్సైటు నుండి ఉచితంగా డౌన్లోడ్ చేసుకుని, పూర్తిగా నింపి, అవసరమైన విద్యార్హతల పత్రాలతో పాటు కుల ధృవీకరణ పత్రాలను కూడా జతపరిచి అందజేయాలి. ఆఫ్ లైన్ ద్వారా అనగా స్వయంగా వచ్చి అప్లికేషన్ అందజేయాలనుకునేవారు ఎటువంటి ఫీజును చెల్లించాల్సిన అవసరం లేదు. ఇప్పటికే కొనసాగుతున్న ఆన్ లైన్ విధానం ద్వారా అప్లికేషన్ సబ్మిట్ చేసేవారు పూర్తి ఫీజును ఆన్ లైన్ ద్వారానే చెల్లించాల్సి ఉంటుంది. వీరికి అడ్మిషన్ పూర్తయిన తరువాత ఇగ్నో ద్వారా ఫీజు వాపసు చేయబడుతుంది. అన్ని రకాల అడ్మిషన్లకు చివరి తేది 31 జనవరి 2018.

**కామన్ సర్వీసు సెంటర్లు/ మీ సేవ కేంద్రాలు ద్వారా ఇగ్నో సేవలు..**

ఇగ్నో దేశం లో ఉన్న అని కామన్ సర్వీసు సెంటర్లు మరియు మీసేవ కేంద్రాలతో తమ ఆన్ లైన్ సేవల (అడ్మిషన్లు) కోసం ఒప్పందాన్ని ఖరారు చేసుకుంది. ఈ ఒప్పందం ద్వారా ఇగ్నో లో వివిధ కోర్సులలో చేరాలనుకునే అభ్యర్థులు ఇగ్నో కి సంబంధించిన డిజిటల్ మరియు ఆన్ లైన్ సేవలకోసం ఈ సర్వీసు సెంటర్లని సంప్రదించాలి. ఈ సెంటర్ల నిర్వాహకులు వారి నెట్ వర్క్ ద్వారా ఇగ్నో ఆన్ లైన్అడ్మిషన్లను నిర్వహిస్తారు. అడ్మిషన్లకు అవసరమైన పత్రాలను, ఫోటోలను స్కాన్ చేయడం, వాటిని అప్ లోడ్ చేయడం, ఆయా కేంద్రాల అక్కౌంట్ ద్వారా ఫీజులు చెల్లించడం వంటి సహకారాన్ని ఈ సెంటర్ల ద్వారా పొందవచ్చు. దీనికోసం నామ మాత్రపు ఫీజును వసూలు చేస్తారు. ఆన్ లైన్ ద్వారా ఇగ్నో అప్లికేషన్లు పంపడానికి సదుపాయాలు లేని గ్రామీణ ప్రాంతాల అభ్యర్థులకు ఈ విధానం చాలా ఉపయోగ పడుతుంది. మరిన్ని వివరాల కోసం: ఉషోదయ జంక్షన్, ఎంవిపి కాలనీలో వున్న ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని లేదా ఇగ్నో అధ్యయన కేంద్రాలను సంప్రదించగలరు. ఇగ్నో విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రాన్ని ఫోన్: 0891-2511200/300/400 amp; మొబైల్ : 84 990 844 28 నెంబర్లలో సంప్రదించగలరు.

# అండమాన్‌లో ఏర్పాటు చేయనున్న 'అల్లూరి' విగ్రహం రెడీ

విశాఖపట్నం: రాష్ట్ర అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ఆధ్వర్యంలో దాత మంతెన వెంకట సత్యనారాయణరాజు (పల్లంకుర్రు బాబు) సహకారంతో అండమాన్ రాజధాని పోర్టు బ్లెయిర్‌లో ఏర్పాటు చేయనున్న 'విప్లవజ్యోతి' అల్లూరి సీతారామరాజు విగ్రహం సిద్ధమైనట్లు, విశాఖపట్నం నుండి ఓడలో తరలించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు రాష్ట్ర అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విగ్రహం భూమిపూజ ముందుగా ప్రకటించినట్లు ఫిబ్రవరి 3న కాకుండా 5వ తేదీన చేస్తున్నట్లు, మార్చి 18న ఉగాది పర్వదినాన ఆవిష్కరిస్తున్నట్లు, 1న అండమాన్ వెళ్ళుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అండమాన్‌లో విగ్రహం ఏర్పాట్లను పర్యవేక్షించుటకు రాష్ట్ర అల్లూరి యువజన సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి యిళ్ల శ్రీకాంత్, కార్యవర్గ సభ్యుడు రాజాసాగి సత్యనారాయణరాజు (కురపల్లి బాబు)లను నియమిస్తున్నట్లు పడాల తెలిపారు.



# జగన్నాయకపూర్ ఆదిత్యలో సంక్రాంతి సంబరాలు

## భోగిమంటలు, సంక్రాంతి సంబరాలతో అలరించిన శేషారెడ్డి కోలాటం





కాకినాడ : స్థానిక జగన్నాయకపూర్ ఆదిత్యలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో విచ్చేసి, ఉత్సాహంగా పాల్గొని విద్యాలయ ప్రాంగణమంతా పల్లెవాతావరణాన్ని ప్రతిబింబించేలా ముగ్గులు, గొబ్బెమ్మలు, బొమ్మల కొలువు, భోగిమంటతో సంక్రాంతి పాటలతో కోలాహలంగా మారిన ఈ సందర్భంలో విద్యార్థులచే ఉపాధ్యాయులు, వైకుంఠపాళి, పులి-మేక, తొక్కుడు బిళ్ళ, గాలిపటాలు, అష్టాచెమ్మ, వామనగుంట, చింతపిక్కలు, గవ్వలు, ఏడుపెంకులు, దూదూపుల్ల, చాకలిబండ మొదలగు ఆటలు నేర్పించి ఆడించారు. సంక్రాంతి ప్రాముఖ్యాన్ని తెలిపే సాంస్కృతిక కార్యక్రమాల్లో జానపద గీతాలు, భోగిపండ్ల కార్యక్రమం, హరిదాసు కీర్తనలతో ఆనాటి తెలుగు వైభవాన్ని ఈనాటి పిల్లలకు ఉపాధ్యాయులు చాటిచెప్పారు. అదేవిధంగా పిల్లల తల్లిదండ్రులకు అంత్యాక్షరి, రంగవల్లుల పోటీలు, గోరింటాకు మరియు గాలిపటాలు ఎగురవేయడం, తాడు-బొంగరం ఆటలతో పోటీలు నిర్వహించారు. ఈ సంక్రాంతి వేడుకల్లో ఛైర్మన్ శేషారెడ్డి విద్యార్థినులతో ఆడిన కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలచింది. కాకినాడ అర్బన్ డిప్యూటి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ వాణి కుమారి ముఖ్యఅతిథిగా విచ్చేయగా, ఆదిత్య విద్యా సంస్థల ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, లక్ష్మీ రాజ్యం, స్కూల్ డైరెక్టర్ ఎన్.శృతిరెడ్డి, ప్రిన్సిపాల్ బి.సుప్రజారాణి, తదితరులు పాల్గొన్నారు.

# రూ. 30 కోట్లతో ఉప్పలగుప్తం గ్రామం అభివృద్ధి

అమలాపురం : గడచిన మూడున్నర సంవత్సరాల్లో ఉప్పలగుప్తం గ్రామాన్ని 30 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరిగిందని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. గురువారం జన్మభూమి - మా ఊరు 5వ విడత ఆఖరి రోజు గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ గ్రామంలో లేనంత అభివృద్ధి ఉప్పలగుప్తంలో జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. 3 కోట్ల 50 లక్షలతో 211 గృహాలను మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. మండలంలో 282 మందికి కాపు కార్పొరేషన్ ద్వారా 5 కోట్లు రుణాలు మంజూరు చేయడం జరిగిందని, 5 కోట్ల 23 లక్షలు రైతు రుణమాఫీ చేయడం జరిగిందని, 3 కోట్ల 40 లక్షలు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో రహదారులకు శంకుస్థాపన చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదగాడవిల్లి సొసైటీ అధ్యక్షులు నిమ్మకాయల జగ్గయ్యానాయుడు, ఉప్పలగుప్తం జడ్పిటిసి సభ్యులు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, అమలాపురం ఎఎంసి ఛైర్మన్ నిమ్మకాయల సూర్యనారాయణమూర్తి, అల్లవరం డీసీ ఛైర్మన్ నిమ్మకాయల చెల్లయ్యానాయుడు, గ్రామ సర్పంచ్ పెయ్యిల రమాదేవి, నియోజకవర్గం జన్మభూమి పరిశీలకులు జిఎస్.పాండాదాస్, హార్టికల్చర్ ఏడి సిహెచ్.శ్రీనివాస్, ఎంపిడిఓ దీక్షితులు, మండల తహశీల్దార్ ఎస్.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి ఆఖరి రోజు అమలాపురం పట్టణంలోని 2, 4 వార్డుల్లో జరిగిన గ్రామసభలో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడున్నర సంవత్సరాల్లో 2వ వార్డులో 1 కోటీ 98 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, పాఠశాలల వంటి అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. 138 మందికి నెలకు 1 లక్ష 50 వేలు చొప్పున గడిచిన మూడున్నర సంవత్సరాల్లో 50 లక్షలు, పెన్షన్లు ఇవ్వడం జరిగిందని శాసనసభ్యులు తెలిపారు. 69 కుటుంబాల వారికి బోడసకుర్రులో గృహాలు ఇవ్వడం జరిగిందన్నారు. 56 మందికి దీపం పథకంలో గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. కాపు కార్పొరేషన్ ద్వారా 17 మందికి 50 లక్షలు రుణాలు ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే



తెలిపారు. అమలాపురం మున్సిపల్ ఛైర్మన్ చిక్కాల గణేష్ మాట్లాడుతూ తామరచెరువును 2 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. అలాగే 40 లక్షలతో గడియార స్థంభం సెంటర్‌ను అభివృద్ధి చేస్తునామని, దీనిని ఉగాదికి పూర్తిచేస్తామని అన్నారు. 1 కోటీ 20 లక్షలతో 3 స్మశాన వాటికల్ని అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. బోడసకుర్రులో 1636 గృహాలు పట్టణ నిరుపేదలకు నిర్మిస్తున్నామన్నారు. 2వ వార్డు కౌన్సిలర్ ఆశెట్టి ఆదిబాబు తల్లి భారతమ్మ జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థులకు శాసనసభ్యులు, ఛైర్మన్‌ల చేతులు మీదుగా బ్యాగ్‌లు పంపిణీ చేసారు. అలాగే 80 మంది భవన నిర్మాణ కార్మికులకు 2 లక్షలు విలువైన టూల్‌కిట్లను ఎమ్మెల్యే పంపిణీ చేసారు. ఈ సమావేశంలో అమలాపురం ఆర్డీవో బి.వెంకటరమణ, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ శ్రీమతి పెచ్చెట్టి విజయలక్ష్మి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ మెట్ల రమణబాబు, మున్సిపల్ కమీషనర్ సిహెచ్‌వివిఎస్ బాపిరాజు, మండల తహశీల్దార్ బేబి జ్ఞానాంబ, పట్టణ టిడిపి అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, మున్సిపల్ విప్ నల్లా స్వామి, మాజీ ఎఎంసి ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, ఏపి భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి డైరెక్టర్ గళ్ళా రాము, 2వ వార్డు కౌన్సిలర్ ఆశెట్టి ఆదిబాబు, 4వ వార్డు కౌన్సిలర్ యిళ్ళ సతీష్, ఇతర వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 11183 మంది భవన నిర్మాణ కార్మికులకు టోల్‌కిట్స్ జన్మభూమిలో మంజూరు



అమలాపురం : రాష్ట్రంలో శిక్షణ పొందిన 11 వేల 183 మంది భవన నిర్మాణ కార్మికులకు 2,79,57,500 రూపాయలు విలువైన టూల్ కిట్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమంలో మంజూరుచేయడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి డైరెక్టర్ గళ్ళా రాము గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక్కొక్క కిట్ రూ. 2,500లు విలువైనది కాగా రాష్ట్రంలో 5371 మంది ఎలక్ట్రీషియన్లకు, 3690 మంది తాపీ పనివారికి, 2122 మంది ప్లంబింగ్ కార్మికులకు ఈ కిట్లు మంజూరైనట్లు రాము తెలిపారు. కాగా జిల్లాలో 859 మందికి 2147500 రూపాయలు విలువైన ఈ కిట్లు మంజూరు కాగా ఇందులో 413 మంది ఎలక్ట్రీషియన్లు, 283 మంది తాపీ పనివారు, 163 మంది ప్లంబర్లు వున్నారని రాము తెలిపారు.

గురువారం అమలాపురం పట్టణంలోని 2, 4వ వార్డులకు సంబంధించి జరిగిన జన్మభూమి - మా ఊరు ముగింపు గ్రామసభలో అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు నాక్ ద్వారా శిక్షణ పొందిన ఎలక్ట్రీషియన్లకు, 45 మంది తాపీ పనివారికి 2 లక్షలు రూపాయలు విలువచేసే టూల్‌కిట్లను పంపిణీ చేయడం జరిగింది.

# ప్రజా సంబంధాల సమాచారానికి గోప్యత వర్తించదు

## ఆర్టీఐ చట్టం రాష్ట్ర అవార్డుగ్రహీత కాండ్రేగుల వెంకటరమణ




విశాఖపట్నం : ప్రజా ప్రయోజనాలుంటే అధికార యంత్రాంగం వ్యక్తిగత సమాచారాన్నైనా దరఖాస్తుదారులకు ఇవ్వాలని సమాచార హక్కు (ఆర్టీఐ) చట్టం రాష్ట్ర అవార్డుగ్రహీత, ఆర్టీఐ అమలు, పర్యవేక్షణ జిల్లా కమిటీ సభ్యుడు, ఉద్యమకర్త కాండ్రేగుల వెంకటరమణ పేర్కొన్నారు. ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్‌టీయుసీ) యువజన విభాగం ఆధ్వర్యంలో బుధవారం ఈస్ట్ కోస్ట్ ఆర్ఎస్‌సీ కార్యాలయంలో జరిగిన 'సమాచార హక్కు చట్టం-ప్రభుత్వ కార్యాలయాలు-పారదర్శకత' అంశంపై జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాల్సిన ప్రజాప్రతినిధులు, అధికారయంత్రాంగానికి వ్యక్తిగత గోప్యత హక్కు వర్తించదన్నారు. అయితే ప్రభుత్వ విధులతో సంబంధం లేని వ్యక్తిగత విషయాల జోలికి ఎవ్వరూ వెళ్లకూడదని ఆయన స్పష్టం చేశారు. రికార్డులు లేవంటే కుదరదు ... అందుకు కారణాలు వెల్లడించాలని, కార్యాలయంలో లేని రికార్డుల బాధ్యులపై పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయాలని స్పష్టం చేశారు. సరైన ప్రశ్నలు వేసిన చోట సాధికారిత లభిస్తుందన్నారు. ప్రభుత్వ రికార్డుల్లో ఉన్న సమాచారానికి బాధ్యులు, యజమానులు ప్రజలేనన్నారు. హక్కుల అమలు, ఫిర్యాదుల పరిశీలన, ఏకపక్ష చర్యలను ప్రశ్నించడానికి, అక్రమాలను నిరోధించడానికి ఆర్టీఐ చట్టాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. వ్యక్తిగత సమాచారాన్ని కాపాడడానికి గోప్యతను ప్రాథమిక హక్కుగా పేర్కొంటూ సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన నేపథ్యంలో గోప్యత హక్కుకన్నా సమాచార హక్కు గొప్పదన్న విషయాన్ని అందరూ గుర్తించాలన్నారు. కార్యాలయం నిర్వహించే కార్యక్రమాలను ప్రభుత్వ వెబ్‌సైట్‌లో పొందుపరిచనట్లైతే ఆర్టీఐ దరఖాస్తుల సంఖ్య తగ్గుతాయన్నారు. ప్రజలపై ప్రభావం చూపే విధాన నిర్ణయాల సమాచారాన్ని సహ చట్టం సెక్షన్ 4 (1) (సి) ప్రకారం అధికారులు వెల్లడించాలని కాండ్రేగుల వెంకటరమణ డిమాండ్ చేశారు. ఆర్టీఐ విజయాలు, సమాచార కమిషన్, కోర్టుల తీర్పులు, ప్రభుత్వ ఉత్తర్వులు, తాజా పరిణామాల గురించి ఆయన వివరించారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన ఐఎన్‌టీయుసీ (యువజన విభాగం) జిల్లా అధ్యక్షుడు జి.గోవిందరావు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనంకు దోహదపడు సమాచార హక్కు (ఆర్టీఐ) చట్టంతోపాటు ప్రజా జీవితంలో నిత్యం ఎదుర్కొనే సమస్యలకు పరిష్కార మార్గాలు చూపే చట్టాలపై విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు.

ఈ సమావేశంలో శ్రామిక కాంగ్రెస్ అధ్యక్షుడు కె.ఎస్.మూర్తి, ఐఎన్‌టీయుసీ జిల్లా అధ్యక్షులు మంత్రి రాజశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కె.ఎస్.మోహన్‌కుమార్, శ్రామిక కాంగ్రెస్ జిల్లా కో-ఆర్డినేటర్ టి.వి.మౌళేశ్వరరావు, రైల్వే, షిప్‌యార్డు ఐఎన్‌టీయుసీ ప్రధాన కార్యదర్శి గల్లా అప్పారావు, అఖిలభారత రైల్వే ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం డివిజనల్ సెక్రటరీ పి.వి.ఆర్.మోహనరావు, కార్యాలయ కార్యదర్శి పినపల్లి వెంకటరమణ, నేవల్ డాక్‌యార్డు, స్టీల్‌ప్లాంట్, బీహెచ్‌పీవీ, మిలటరీ ఇంజినీరింగ్ సర్వీస్, ఎన్ఎస్‌టీఎల్, ఎన్ఎండీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# తేదేపాలో ఆగ్రహ జ్వాలలు

## అశ్లీల చిత్రం తెచ్చిన అనర్థం పార్టీకి తీరని మచ్చ

పెద్దాపురంః పెద్దాపురం మునిసిపల్ వైస్ చైర్మన్ కురుపూరి రాజు ఒక మహిళ అశ్లీల చిత్రాన్ని తీసి, దానిని తేదేపా వాట్సాప్, గ్రూప్‌లో పెట్టడంతో పట్టణంలో ఒక్కసారిగా ఆగ్రహజ్వాలలు ఎగిసిపడ్డాయి. చిత్రాన్ని తిలకించిన ప్రజా ప్రతినిధులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ గ్రూపులో మహిళా నాయకులు, ప్రజా ప్రతినిధులు ఉండడం మహిళల ఆగ్రహానికి మరింత ఆజ్యం పోసినట్లయింది.

పిడుగుపాటు లాంటి వార్త పార్టీ నాయకులతోపాటు, ప్రజాప్రతినిధులకూ చేరినదని స్థానిక నాయకులు చెబుతున్నారు. పార్టీ పరువు మంట గలిసినదని, అతనిని పార్టీ నుండి వెంటనే తొలగించాలని, పోలీసులకు ఫిర్యాదు చేసి పార్టీ పరువుని కాపాడుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అయితే, పార్టీ పరువుని కాపాడాలని అనుకుంటే, గోటితో పోయినదానిని, గొడ్డలిదాకా తెచ్చి పార్టీ పరువు మంటకలిసిపోకుండా ఉండడానికి వైస్ చైర్మన్ కురుపూరి రాజు చేసినది తప్పేనని తెలిసిన వెంటనే పట్టణ తేదేపా నాయకత్వం, ప్రజాప్రతినిధులు స్పందించి కురుపూరి రాజుచేత వివరణ ఇప్పించి ఉంటే ఈ వివాదం ఇంత దూరం రేపేది కాదని అంటున్నారు. అలా చెయ్యకపోగా కురుపూరి రాజు బీసీ వర్గానికి చెందిన వాడు కావడం, నిరంతరం గౌరవ ఉప ముఖ్యమంత్రి , హోంమంత్రి చినరాజప్ప వెంటే ఉండడం, ఆయనతో సమానంగా ప్రజలలో ప్రచారం పొందడం, జీర్ణించుకోలేని కొన్ని శక్తులు, కురుపూరి రాజు చేసిన తప్పిదాన్ని ఉద్దేశ్యపూర్వకంగానే, విస్తృతంగా, ప్రచారం చేయడంతో కురుపూరి రాజు బలిపశువు అయ్యాడని పట్టణ బీసీ వ్గాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

బీసీ పట్టణంగా పేరుపొందిన పెద్దాపురం పట్టణానికి, ద్వితీయ పౌరుడు, పురపాలక సంఘ వైస్ చైర్మన్ అయిన కురుపూరి రాజు చేసిన తప్పును పట్టణ నాయకత్వం పట్టించుకోకుండా ఒంటరి వాడుగా వదిలివేయడం, విచారకరమని, రానున్న ఎన్నికల్లో ఈ సమస్య పార్టీపై ప్రభావం చూపవచ్చునని పట్టణ వర్గాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# చిత్రభాను

## వర్మ మరో సంచలనం?

వివాదాస్పద దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరో సంచలనానికి తెర తీశాడు. ఈ సారి ఏకంగా పోర్న్ స్టార్‌తో రంగంలోకి దిగారు. అమెరికాకు చెందిన మియా మల్కోవా అనే పోర్న్ స్టార్‌తో షార్ట్ ఫిల్మ్




తీస్తున్నాడు. దీనికి 'గాడ్, సెక్స్ అండ్ ట్రూత్' అని పేరు పెట్టాడు. తాజాగా దీనికి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేశాడు. మియా మల్కోవాతో పూర్తి నగ్నంగా ఈ షార్ట్ ఫిల్మ్ తీసినట్లు ఫస్ట్ లుక్ చూస్తే స్పష్టమవుతోంది. వర్మ తీసే వాటిలో బూతు కంటెంటు ఉంటుందని అందరికీ తెలుసు కానీ.... మరీ ఈ రేంజిలో తీయడం ఇదే తొలిసారి. జనవరి 16న ట్రైలర్ సంక్రాంతి తర్వాత కనుమ పండగ సందర్భంగా జనవరి 16వ తేదీన గాడ్, సెక్స అండ్ ట్రూత్' షార్ట్ ఫిల్మ్ ట్రైలర్ విడుదల కాబోతోంది. మరి దీని ద్వారా వర్మ ఏం చెప్పబోతున్నాడు? అని అందరిలోనూ ఆసక్తి నెలకొంది. దేవుడికి, సెక్స్‌కు లింకు దేవుడికి, సెక్స్‌కు లింకు పెట్టి సృష్టి రహస్యాన్ని వర్మ.....తనదైన శైలిలో చెప్పబోతున్నారా? లేక ఈ సమాజంలో నెలకొన్న పరిస్థితులు మీద సెటైర్లు వేయబోతున్నారా? లేక ఇంకా ఏదైనా కొత్త విషయం చెప్ప బోతున్నారా? అనేది హాట్ టాపిక్ అయింది. విలువైన విషయం ఉందన్న వర్మ గాడ్, సెక్స్ అండ్ ట్రూత్' ద్వారా చాలా విలువైన విషయం చెప్పబోతున్నాను. తెలివైన మియా మల్కోవాతో కలిసి పని చేయడం చాలా ఆనందంగా ఉంది అని రామ్ గోపాల్ వర్మ చెప్పుకొచ్చారు. 25 ఏళ్ల మియా మల్కోవా అమెరికాకు చెందిన పోర్న్ స్టార్ మియా మల్కోవా వయసు 25 సంవత్సరాలు. ఇప్పటి వరకు 100కుపైగా పోర్న్ సినిమాల్లో నటించింది. గాడ్, సెక్స్ అండ్ ట్రూత్' ద్వారా ఆమె తొలిసారిగా ఒక ఫీచర్ ఫిల్మ్ లో నటిస్తోంది.

సన్నీ లియోన్ మాదిరి ఇండియాలో సన్నీ లియోన్ మాదిరిగా ఇండియన్ సినిమాల్లో రాణించేందుకు మియా మల్కోవా ఉవ్విల్లూరుతోంది. ఇలా వర్మ ద్వారా ఆమె ఇండియన్ ఎంటర్టైన్మెంట్ రంగంలోకి అడుగు పెడుతోంది. గాడ్, సెక్స్ అండ్ ట్రూత్' తర్వాత ఆమె కెరీర్ ఎలా మలుపు తిరగబోతోందో చూడాలి. వర్మ నువ్వు మామూలోడివి కాదు, ఇవన్నీ ఎలా? రామ్ గోపాల్ వర్మ ఓ వైపు నాగార్జునతో ఓ సినిమా, ఎన్టీఆర్ బయోపిక్ మూవీ తీస్తున్న సంగతి తెలిసిందే. దీంతో పాటు కడప' అనే వెబ్ సిరీస్ తో పాటు మరిన్ని వెబ్ సిరీస్ లు తీస్తున్నాడు. ఇవన్నీ తీస్తూనే మరో వైపు షార్ట్ ఫిల్ము తీస్తుండటం కేవలం వర్మకే చెల్లింది.

## '24' ముద్దులతో హెబ్బా పటేల్



తన సినిమాలన్నీ వరుసగా బాక్స్ ఆఫీస్ వద్ద బోల్తా కొట్టిన హెబ్బా పటేల్‌కు మాత్రం అవకాశాలు తగ్గడం లేదు. కుమారి 21ఎఫ్,ఎక్కడికి పోతావు చిన్నవాడా మినహాయిస్తే.. ఆమె నటించిన ఆడోరకం ఈడోరకం, 'నాన్న నేను నా బోయ్ ఫ్రెండ్స్', 'ఏంజెల్' సినిమాలు ఫ్లాప్స మూటగట్టుకున్నాయి. అయినా హెబ్బా చేతిలో మరో సినిమా వచ్చి పడింది. 'మిణుగురులు' సినిమాతో విమర్శకుల ప్రశంసలు అందుకున్నయోధ్య కుమార్ దర్శకత్వంలో 'శ్రీ లక్ష్మి అండ్ 24 కిసెస్' అనే ప్రాజెక్ట్ త్వరలోనే పట్టాలెక్కనుంది. ఈ సినిమాలో హీరోయిన్ పాత్ర కోసం తాజాగా హెబ్బా పటేల్ ను ఓకె చేశారు. మరోసారి బోల్డ్ క్యారెక్టర్: 'శ్రీలక్ష్మి24కిసెస్' సినిమాలో అవకాశంపై హెబ్బా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. 'కుమారి 21 ఎఫ్... తరహాలోనే '24 కిసెస్'లో కూడా నాది చాలా బోల్డ్ క్యారెక్టర్. ఆ సినిమాకు ఎంత క్రేజ్ వచ్చిందో, దీనికి కూడా అంతే క్రేజ్ వస్తుంది' అని హెబ్బా ధీమాగా చెబుతోంది. గ్లామర్ డోసు పెంచుతారా?: 'శ్రీలక్ష్మి24కిసెస్'లో బోల్డ్ సన్నివేశాలు పీక్ స్టేజ్ లో ఉంటాయన్న టాక్ వినిపిస్తోంది. హెబ్బా గ్లామర్ ను పూర్తిగా వినియోగించుకునేలా ఘాటైన సన్నివేశాలు ఉంటాయట. అయితే మరీ ఘాటు ఎక్కువైతే సెన్సార్ వాళ్లు అభ్యంతరం చెప్పరా? అన్న ప్రశ్నలు కూడా వ్యక్తమవుతున్నాయి. 'కుమారి 21ఎఫ్'లో: 21ఎఫ సినిమాలో మోడల్ పాత్రలో అటు ఎక్స్ పోజింగ్, ఇటు బోల్డ్ నెస్ రెండు విషయాల్లోనూ హెబ్బా పటేల్ ఎక్కడా తగ్గలేదు. ఇప్పుడు '24కిసెస్'లోనూ హెబ్బా అదే స్థాయిలో రెచ్చిపోతుందనుకుంటున్నారు. చైల్డ్ ఆర్టిస్ట్ నుంచి హీరోగా ఎదిగిన తేజ సజ్జా ఈ సినిమాలో హెబ్బా సరసన హీరోగా నటిస్తున్నాడు. సందేశాత్మకంగా ఉంటుందా? అయితే ఏదైనా ఒక పరిమితి వరకే బాగుంటుంది కానీ.. హద్దులు దాటితే కష్టమే. అయితే 'మిణుగురులు'లాంటి సినిమా తెరకెక్కించిన దర్శకుడు ఈ సినిమా తీస్తుండటంతో.. అంతర్లీనంగా మంచి సందేశం ఏమైనా యాడ్ చేస్తున్నాడేమో అన్న అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

## ఆ సినిమాపై కక్ష కట్టారా.. 300 కట్స్?



వివాదాల నడుమ కొట్టుమిడుతూ విడుదలకు సిద్ధమవుతున్న పద్మావత్ చిత్రానికి సంబంధించిన ఓ ఆసక్తికరమైన వార్త మీడియాలో తిరుగుతున్నది. దీపికా పదుకొన్ నటించిన ఈ చిత్రానికి తొలుత సెన్సార్ బోర్డు అనుమతి నిరాకరించిన సంగతి తెలిసిందే. పద్మావతి పేరుతో సెన్సార్ కోసం వెళ్లిన ఈ చిత్రానికి అధికారులు అనేక ఆంక్షలు విధించినట్టు బాలీవుడ్ పత్రిక ఓ కథనాన్ని వెల్లడించింది.

పద్మావతి చిత్రాన్ని సెన్సార్ కోసం పంపినపుడు బోర్డు అధికారులు సుమారు 300 కట్స్ సూచించినట్టు సమాచారం. ఈ సినిమాలో పేర్కొన్న ఢిల్లీ, చిత్తోర్‌గఢ్, మేవార్ సంబంధించిన అంశాలను తొలగించాలని దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీని ఆదేశించినట్టు కథనంలో పేర్కొన్నారు. భన్సాలీ నిరాకరణ అంతేకాకుండా వారు అభ్యంతరం వ్యక్తం చేసిన సన్నివేశాలపై కత్తెర వేయాల్సిందేనని అధికారులు ఒత్తిడి తెచ్చినట్టు పేర్కొన్నది. అయితే సెన్సార్ అధికారుల సూచనలపై భన్సాలీ పెదవి విరిచినట్టు సమాచారం. సెన్సార్ బోర్డు చీఫ్ ఖండన అయితే పద్మావతి చిత్రానికి 300 కట్స్ సూచించారనే వార్తలో ఎలాంటి నిజం లేదు. అవన్నీ అవాస్తవాలే అని సెన్సార్ బోర్డు చైర్మన్ ప్రసూన్ జోషి వివరణ ఇచ్చారు. తాము కేవలం 5 కట్స్ మాత్రమే సూచించనట్టు ఆయన తెలిపారు. సతి, ఇతర అంశాలను మాత్రమే తొలగించాలని, ఘూమార్ అనే పాటలో కొన్ని అభ్యంతరాలను లేవనెత్తామని తన వివరణలో జోషి పేర్కొన్నారు. మాపై బురద జల్లుతున్నారు పద్మావతి సెన్సార్ విషయంలో బోర్డుపై అనేక అభండాలు వేస్తున్నారు.

ఈ వివాదంలోకి కేంద్ర సెన్సార్ బోర్డు పేరును అనవసరంగా లాగుతున్నారు.

పద్మావతి పేరును పద్మావత్ మార్చాలని సూచించాం అని జోషి తెలిపారు. ఈ చిత్రానికి యూ/ఏ సర్టిఫికెట్‌ను సెన్సార్ జారీ చేసిన సంగతి తెలిసిందే. జనవరి 25న సినిమా రిలీజ్ కాగా పద్మావత్ చిత్రాన్ని జనవరి 25న రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. అయితే ఈ సినిమా రిలీజ్‌పై అధికారికంగా నిర్మాతలు ఎలాంటి ప్రకటన చేయలేదు. రిపబ్లిక్ డే సందర్భాన్ని పురస్కరించుకొని సినిమాను విడుదల చేయడానికి నిర్మాతలు ప్రయత్నిస్తున్నట్టు సమాచారం.



## శ్రీదేవి కూతురు హాట్ హాట్

హీరోయిన్ శ్రీదేవి కూతురు జాహ్నవి కపూర్ 'ధడక్' అనే సినిమా ద్వారా హీరోయిన్‌గా పరిచయం కాబోతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన షటింగ్ జరుగుతోంది. హీరోయిన్ అంటే నాజూకుగా, ఫిగర్ చూడటానికి సెక్సీగా ఉండాలి. మరి అలా ఉండాలంటే రోజూ కష్టపడాలి. జాహ్నవి కపూర్ ఈ విషయంలో ఏమాత్రం కాంప్రమైజ్ కావడం లేదు. జాహ్నవి కపూర్ వెళుతున్న జిమ్ వద్ద కాపుకాసిన ఫోటోగ్రాఫర్లు ఇలా తమ కెమెరాల్లో ఆమె అందాలు బంధించారు. జాహ్నవి కపూర్ ఫిజిక్ చూడటానికి చాలా బావుందని, చిన్నతనంలో శ్రీదేవిని చూసినట్లే ఉందని అంటున్నారు అభిమానులు. బ్యాక్ లుక్ కేక ఈ ఫోటోలు చూసిన నెటిజన్లు జాహ్నవి కపూర్ ఫ్రంట్ సైడ్ కంటే బ్యాక్ సైడ్ లుక్కే చాలా అందంగా ఉందని, కుర్రాళ్ల మతి పోగొట్టే విధంగా ఉందనే అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

## ఫ్యాన్స్ కాళ్లకు నమస్కరించిన సూర్య



అభిమాన నటుడు కన్పించగానే ఫ్యాన్స్ వారి కాళ్లకు నమస్కరిస్తుంటారు. ప్రముఖ నటుడు సూర్యకు కూడా ఇలాంటి సంఘటనే ఎదురైంది. సూర్య కథానాయకుడిగా నటించిన చిత్రంగ్యాంగ్. కీర్తి సురేశ్ కథానాయిక. విఘ్నేష్ శివన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సందర్భంగా బుధవారం రాత్రి చెన్నైలో ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించారు. సూర్య స్టేజ్‌పైకి రాగానే అభిమానులు ఒక్కసారిగా స్టేజ్‌పైకి వెళ్లి సూర్య కాళ్లకు నమస్కరించారు. దాంతో కాస్త ఇబ్బంది పడిన సూర్య వెంటనే వారి కాళ్లకు నమస్కరించారు. ఈ దృశ్యాన్ని కొందరు అభిమానులు వీడియో తీసి సోషల్‌మీడియాలో పోస్ట్ చేశారు. సూర్య తన అభిమానుల కాళ్లకు నమస్కరించడం చూసి అక్కడి వారు షాకయ్యారు. గతంలో సూపర్‌స్టార్ రజనీకాంత్ అభిమానులతో సమావేశమైనప్పుడు ఆయన స్టేజ్ మీదకు రాగానే అభిమానులు ఆయన కాళ్లు నమస్కరించేందుకు స్టేజ్‌పైకి దూసుకెళ్లారు. అప్పుడు రజనీ.. ఇలా పరాయి వ్యక్తి కాళ్లకు నమస్కరించకూడదని కేవలం దేవుడికి, తల్లిదండ్రులకు, పెద్దలకు మాత్రమే నమస్కరించాలని తెలిపారు.




తిరుమల శ్రీవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు. ముందుగా ఆలయ శాస్త్రోక్త ప్రకారం ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు ప్రత్యేక పూజలు చేయించారు. కాలినడకన పుష్కరిణికి వెళ్లి ఆ జలాన్ని సంప్రోక్షణ చేసుకున్నారు. తిరుమల మాడ వీధులలో పర్యటించి భక్తులకు ఎటువంటి అసౌకర్యాన్ని కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు.




లక్కవరపుకోట జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిజిటల్ తరగతి గదులను ప్రారంభించి బోధనా కార్యక్రమాల అమలు తీరును పరిశీలిస్తున్న విశాఖ శాసన మండలి సభ్యుడు ఎం.వి.వి.ఎస్.మూర్తి, శృంగవరపుకోట శాసనసభ్యురాలు కోళ్ళ లలిత కుమారి, తదితరులు

# 59వ రోజు ముగిసిన ప్రజాసంకల్పయాత్ర



చిత్తూరు : ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష నాయకుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర 59వ రోజు చిత్తూరు జిల్లాలోని బీరమాకుల పల్లి వద్ద ముగిసింది.

గురువారం వైఎస్ జగన్ 13.8 కిలో మీటర్లు నడిచారు. గుండుపల్లి, వెదురు కుప్పం, కాపు మొండివెంగన పల్లి, బలిజ మొండివెంగన పల్లి, కమ్మ కండ్రిగ, బ్రాహ్మణపల్లి, అనుంపల్లి, నెమ్మలగుంటపల్లి, నూతిగుంట పల్లి మీదుగా బీరమాకులపల్లి వరకూ ఈరోజు పాదయాత్ర సాగింది.



# చంద్రబాబు బహిరంగ క్షమాపణ చెప్పాలి

అమరావతి: సాగునీటి ప్రాజెక్టుల కోసం నాలుగేళ్లలో సీఎం చంద్రబాబు చేసిందేమి లేదని పీసీసీ అధ్యక్షుడు ఎన్. రఘువీరారెడ్డి ఆరోపించారు. పోలవరం ప్రాజెక్టుపై ఎవరు ఏం చేశారో చర్చకు సిద్ధమా అంటూ చంద్రబాబుకు గురువారం ఆయన బహిరంగ లేఖ రాశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ చేసిన కృషిపై దమ్మంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.

పోలవరం ప్రాజెక్టు కోసం నిధులు కేటాయించి, పనులను ప్రారంభించింది వైఎస్ఆర్ అని గుర్తు చేశారు.

వైఎస్ఆర్ తవ్వించిన కాల్వల ద్వారానే పట్టిసీమకు నీళ్లిచ్చారని వెల్లడించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి హోదాలో ఉండి అబద్ధాలు చెబుతూ రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించడం నేరంతో సమానమని పేర్కొన్నారు. తమ పార్టీపై చెబుతున్న అబద్ధాలకు ఆయన బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. 2019 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తిచేయాలని రఘువీరారెడ్డి డిమాండ్ చేశారు.



జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా తూర్పు నియోజకవర్గం 17వ వార్డు చినవాల్తేరు, ఈస్ట్ పాయింట్ కాలనీలో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీలు ముత్తంశెట్టి శ్రీనివాస్, హరిబాబు, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, జేసీ-2 అట్టాడ సిరి మరియు ముఖ్య అధికారులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తెలుగు సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా భోగి మంటలు, గంగిరెద్దుల విన్యాసాలను తిలకించారు.



# జన్మభూమిలో భారీ రుణమేళా

- భీమిలి నియోజకవర్గంలో 1,019 మందికి రూ. 27 కోట్ల పంపిణీ
- జిల్లాలో 25,276 రేషన్ కార్డులు, 30 వేల పింఛన్లు, 2,561 ఇళ్ల స్థలాలు మంజూరు
- వినూత్న కార్యక్రమాల నిర్వహణతో దేశానికే ఆదర్శం
- రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నంః గత 10 రోజుల నుండి జరుగుచున్న జన్మభూమి - మావూరు ముగింపు కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లాలో జరిగిన అన్ని గ్రామ సభల్లో భారీ స్థాయిలో రుణాలు, ఆస్తులు పంపిణీ చేశారు. ఆనందలహరి పేరుతో నిర్వహించిన చివరి రోజు జన్మభూమి - మావూరు గ్రామ సభల్లో లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ సంతోషాన్ని, ఆనందాన్ని వ్యక్తం చేశారు.

భీమిలి నియోజకవర్గ పరిధిలోని భీమిలి, పద్మనాభం, ఆనందపురం మండలాలకు సంబంధించి రుణాలు, ఆస్తుల పంపిణీ కార్యక్రమం భీమిలిలోని వుడా మినీ స్టేడియంలో భారీ స్థాయిలో జరిగింది. రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో పాల్గొని 1,019 మందికి రూ. 27 కోట్ల 45 లక్షల విలువైన రుణాలు, ఆస్తులను పంపిణీ చేశఆరు. 224 మందికి రూ. 1.69 కోట్ల చంద్రన్న బీమా సొమ్ము, 515 మందికి రూ. 22.52 కోట్ల బ్యాంకు లింకేజి రుణాలు, 63 మంది ఎస్సీలకు రూ. 79 లక్షల విలువైన యూనిట్లు, 168 మంది బీసీలకు రూ. 1.84 కోట్ల విలువైన యూనిట్లు, 16 మంది మైనారిటీలకు రూ. 6.5 లక్షల విలువైన యూనిట్లు, ముగ్గురు క్రిస్టియన్ మైనారిటీలకు లక్ష రూపాయలు విలువ చేసే యూనిట్లు, రూ. 48.45 లక్షల విలువ చేసే 8 ట్రాక్టర్లు, రూ. 1.28 లక్షల విలువ చేసే హ్యాండ్ సెట్లు, రూ. 3.75 లక్షల విలువ చేసే 20 మెరైన్ నెట్స్ మంత్రి లబ్ధిదారులకు అందజేశారు. పలు హాస్టళు ్లను, విద్య, ఆరోగ్య, పశు వైద్య శిబిరాలను మంత్రి సందర్శించారు.



ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి కార్యక్రమం ఒక చక్కని వేదిక అని అన్నారు. 2004 ముందు తమ ప్రభుత్వమే ఈ జన్మభూమి కార్యక్రమాన్ని ఒక సామాజిక ఉద్యమంగా ప్రారంభించి, ప్రవాసాంధ్రుల సహకారంతో విజయవంతంగా నిర్వహించిందన్నారు. అయితే తదుపరి సుమారు పదేళ్ల పాటు ఈ కార్యక్రమం నిరాదరణకు గురైందన్నారు. తిరిగి తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తదుపరి గత మూడేన్నరేళ్ల నుండి నాలుగు విడతలుగా ఈ జన్మభూమి - మావూరు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరుగుచున్నదన్నారు.

ప్రస్తుతం నిర్వహిస్తున్న ఐదో విడత జన్మభూమి - మావూరు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 75.212 గ్రామ సభలు నిర్వహించి పెద్ద ఎత్తున నూతనంగా పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, గృహాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ 10 రోజుల జన్మభూమి - మావూరు కార్యమ్రంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల 36 వేల 395 అర్జీలు వచ్చాయని, వాటిలో 75,193 అర్జీలు విశాఖకు చెందినవేనన్నారు. అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా లక్షా 43 వేల 276 రేషన్ కార్డులు, 4 లక్షల పింఛన్లు, 22,515 ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 10,425 మందికి చంద్రన్న బీమా క్లైమ్‌లు చెల్లించామని, 15,214 ఆరోగ్య శిబిరాలు, 7,290 పశు వైద్య శిబిరాలను నిర్వహించడం జరిగిందన్నారు. అదే విధంగా జిల్లాలో 25,276 రేషన్ కార్డులు, 30 వేల పింఛన్లు, 2,561 ఇళ్ల స్థలాలు నూతనంగా మంజూరు చేశామన్నారు. 1,550 మంది చంద్రన్న బీమా క్లైమ్‌లను చెల్లించామని, 1,097ఆరోగ్య శిబిరాలు, 1,078 పశు వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ మధ్య కాలంలో రాష్ట్రంలో పర్యటించిన రాష్ట్రపతి రామనాథ్ కోవింద్ మన ప్రభుత్వం అమలు చేస్తున్న పలు ప్రజాహిత కార్యక్రమాలకు అబ్బురపడ్డారన్నారు.







పరిశ్రమలు పచ్చని పర్యావరణానికి దోహదపడి కాలుష్యాన్ని నియంత్రించి ఆరోగ్యకర వాతావరణానికి పాటుపడాలని స్టీల్‌ప్లాంట్ సీఎండీ మధుసూదన్ అన్నారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

# విజయభాను సంపాదకీయం

## కొత్త భద్రతా విధానం

పౌరుల వ్యక్తిగత గోప్యతకు భంగం కలుగుతున్నదనే ఆందోళన వ్యక్తమవుతున్న తరుణంలో, ఆధార్ సంస్థ (యూఐడీఏఐ) కొత్త భద్రతా విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇటీవలే ఒక పాత్రికేయురాలు ఆధార్ వివరాలను సులభంగా పొందవచ్చునని ఆధారాలతో వెల్లడించడం సంచలనం రేపింది. ఈలోగా ఆర్‌బీఐ అధ్యయనంలో కూడా ఆధార్ వివరాలు వ్యాపారులకు, శత్రువర్గాల కు చేరవచ్చుననే అభిప్రాయం వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో యూఐడీఏఐ ప్రవేశపెడుతున్న కొత్త విధానం ప్రాధాన్యం సంతరించుకున్నది. కొత్త విధానం ప్రకారం- పౌరుడి వ్యక్తిగత వివరాలకు రెండురకాలుగా భద్రత లభిస్తుందని తాజా వార్తలను బట్టి తెలుస్తున్నది. ఆధార్ వివరాలను బ్యాంకులు, టెలికం సంస్థలు మొదలైన వాటికి ఇవ్వవలసి వస్తున్నది. వీటి ద్వారా పౌరుడి వ్యక్తిగత వివరాలు బయటకు పొక్కే అవకాశం ఉన్నది. అందువల్ల వినియోగదారుడు ఆధార్ నెంబర్ ఇవ్వకుండా, వర్చువల్ ఐడీని అందించవచ్చు. ఇష్టం వచ్చినప్పుడు ఎన్నిసార్లయినా ఆ వర్చువల్ ఐడీని మార్చుకోవచ్చు. కొత్త వర్చువల్ ఐడీ తీసుకుంటే, పాతది రద్దయిపోతుంది. ఆధార్ మూల నెంబర్ నిక్షిప్తమై ఉంటుందే తప్ప బయటికి తెలువదు. ఇది మొదటి భద్రతా విధానం. ఈ వర్చువల్ ఐడీతోపాటు అన్ని వివరాలను కాకుండా పేరు, చిరునామా, ఫొటో అందిస్తే సరిపోతుందనేది రెండవ భద్రతా విధానం. ఈ రెండు విధానాల వల్ల వ్యాపార సంస్థలు తమ వినియోగదారుల వివరాలను పూర్తిగా సేకరించలేవు. అందువల్ల పౌరుడి వ్యక్తిగత వివరాలు బయటికి పొక్కే అవకాశం ఉండదనేది యూఐడీఏఐ అభిప్రాయమై ఉంటుంది. ఆధార్ వివరాలు గోప్యంగా లేవని తాజాగా ఒక పాత్రికేయురాలు నిరూపించిన నేపథ్యంలో ఈ గోప్యతా వివాదం తెరపైకి వచ్చింది. ఇటీవల ఒక పాత్రికేయురాలు ఐదు వందల రూపాయలు చెల్లించడం ద్వారా అతి సులభంగా ఆధార్ వివరాలు సేకరించవచ్చునని వెల్లడించింది. ఇందుకు తాను సేకరించిన విధానాన్ని వివరించింది. ఈ వార్తాకథనం వెలువడిన నేపథ్యంలో ప్రభుత్వం ఆధార్ గోప్యతను కాపాడటం ఎట్లా అనే విషయమై కూలంకష అధ్యయనం జరిపి, తగు జాగ్రత్తలు చేపట్టవలసింది. కానీ పాత్రికేయురాలిపైన, ఈ కథనాన్ని ప్రచురించిన ఆంగ్ల పత్రికపైన చర్యల కోసం కేసు నమోదుచేసింది. ఇది పత్రికాస్వేచ్ఛకు భంగకరమంటూ తీవ్ర నిరసన వ్యక్తమైంది. ఈలోగా ఆర్బీఐ అధ్యయ న నివేదిక బయటకు వచ్చింది. ఆధార్ వివరా లు భద్రంగా లేవనేది ఈ అధ్యయన నివేదిక సారాంశం. వ్యాపార సంస్థలు ఏ విలువలకు స్థానం లేకుండా పోటాపోటీగా వ్యవహరిస్తున్న తరుణంలో అవి వినియోగదారుల వ్యక్తిగత వివరాలను ఆధార్ ద్వారా సేకరించడం కష్టమే మీ కాదు. వ్యాపారులే కాకుండా శత్రువులు కూడా ఒకేచోట అన్ని వివరాలు పొందవచ్చు. ఈ వివరాల ఆధారంగా ఇక్కడి వ్యాపారాలను, పరిపాలనను దెబ్బకొట్టవచ్చునని ఆర్బీఐ నివేదిక పేర్కొన్నది. ఈ నేపథ్యంలో యూఐడీఏఐ కొత్త భద్రతా విధానాన్ని ముందుకుతెచ్చింది. కొత్త భద్రతా విధానం వల్ల వ్యాపార సంస్థలకు వ్యక్తిగత వివరాలు అందవు. కానీ ఆధార్ సంస్థ ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా, పౌరుల వివరాల ను ఇతరులకు అందకుండా భద్రపరుచడం సాధ్యమా అనే సందేహం కూడా ఉన్నది. ప్రభుత్వం ఇంత సమగ్రంగా పౌరుల వివరాలను సేకరించడం అవసరమా అనే ప్రశ్నను కొందరు వేస్తున్నారు. బ్యాంకు ఖాతా మొదలుకొని ప్రతి అవసరానికి ఆధార్‌ను తప్పనిసరి చేయడం ద్వారా ప్రభుత్వం అందరి వివరాలను తన గుప్పెటలో పెట్టుకుంటున్నదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఆధార్‌ను ప్రవేశపెట్టడం వల్ల ప్రయోజనాలు లేవని కాదు. దేశవ్యాప్తంగా పలు సంక్షేమ పథకాలు దుర్వినియోగం అవుతున్న విషయం తెలిసిందే. ఒకే వ్యక్తి ఎక్కువ పేర్లతో సంక్షేమ పథకాలను ఉపయోగించుకునే అవకాశం ఉన్నది. బోగస్ పేర్లతో ప్రజాధనం దుర్వినియోగం అవుతున్నది. అవినీతి మూలంగా, పారదర్శకత లేకపోవడం వల్ల పేదరిక నిర్మూలనా పథకాలు ఫలితా లను ఇవ్వడం లేదు. ఆధార్‌కార్డు ద్వారా అవినీతిని, ప్రజాధనం దుర్వినియోగాన్ని అరికట్టాలనే ప్రయత్నం సాగుతున్నది. ఉదాహరణకు తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలలో దుర్వినియోగాన్ని అరికట్టడానికి, పారదర్శకతను ప్రవేశపెట్టడానికి ఆధార్‌ను వినియోగించుకుంటున్నది. ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించినప్పుడు ఆరోపణలకు ఆస్కారం ఉండదు. అయితే ఆధార్ దేశవ్యాప్తంగా కచ్చితంగా సద్వినియోగం మాత్రమే అవుతుందనే హామీ ఇవ్వలేం. ఈ చర్చ అమెరికాలో కూడా సాగుతున్నది. ప్రభుత్వం తాజా పరిజ్ఞానం తోడ్పాటుతో ప్రజల ప్రతి చర్యను నమోదు చేయాలనే ప్రతిపాదన ఉన్నది.

# ప్రాణాలు తీసిన ఈత సరదా

- పండగ సరదా కాస్త విషాదమైంది
- ఒక మృతదేహం లభ్యం.. మరొకదానికోసం గాలింపు





పెందుర్తి : సంక్రాంతి పండుగ శెలవులు వచ్చేసాయి ... ఈ శెలవులను తెగ ఎంజోయ్ చెద్దామని ... ఈతకు వెళ్లిన ఇద్దరు ఇంటర్మిడియట్ విద్యార్థులు దుర్మరణ పాలయ్యారు. ఈ సంఘటన విశాఖపట్నం జిల్లా, పెందుర్తి మండలం, నాయుడుతోట సమీపంలో ఉన్న మేఘద్రిగెడ్డ రిజర్వేయర్‌లో గురువారం సాయింత్రరం చోటు చేసుకుంది. సబ్బవరం మండలం, మల్లునాయుడుపాలెం గ్రామానికి చెందిన శిరవరపు జగదీష్, ఎన్.ఎ.డి కొత్తరోడ్డు ప్రాంతానికి చెందిన శ్రీకర్ అనే ఇద్దరు విద్యార్థులు ఎన్.ఎ.డి శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్మియట్ ఎం.పి.సి సెకండీయర్ చదువుతున్నారు. విరిద్దరు మేఘద్రిగెడ్డ రిజర్వేయర్ లో ఈతకోసం వేళ్లారు. మొదట జగదీష్ నిటిలో దీగాడు. ఆతస్తాత్తుగా జగదీష్ ములుగుపో తుండంతో శ్రీకర్ జగదీష్‌ను రక్షించే ప్రయత్నం చేసాడు. దీనితో శ్రీకర్ ములుగుపోతున్నాడు. వీరిద్దరిని రక్షించడానికి వీరిద్దరితో పాటు ఈతకు వచ్చిన ప్రణీత్ అనే ప్రయత్నించడు. జగదీష్, శ్రీకర్ ఇద్దరు ములుగుపోవడం చూసిన ప్రణతే బయంతో నిటిలో దిగడం మానేసాడు. దీనితో ప్రణత్ ప్రాణా ప్రాయం నుంచి బయట పడ్డాడు. జరిగిన విషయాన్ని ప్రణత్ తన కుటుంబ సభ్యులకు ఫోను ద్వారా సమాచారం అందించారు. ఈ యువకుని బందువులు మేఘద్రిగెడ్డ రిజర్వేయర్ వద్దకు చేరుకుని జరిగిన సంఘటనై పెందుర్తి పోలీసులకు సమాచారం అందించారు. దీనితో సంఘటన స్థలం వద్దకు ఎ.సి.పి అర్జున్, సి.ఐ మురళి, మండల తహాశీల్దారు సూదకర నాయుడు, మరియు రెవెన్యూ సిబ్బంది చేరుకుని యువకులు మృత దేహాలను వెలికీ తిసే గాలింపు చర్యలు చేపట్టారు. ఈ గాలింపులో ఇప్పటి వరకు శ్రీకర్ మృత దేహం లభ్యం మయింది. జగదీష్ మృత దేహం కోసం పోలీసులు గజా ఈత గాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు. తమ కుమారులు ఈత కేళ్లి మృతి చెందడంతో ఇద్దరు యవకులు తల్లితండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు.

# భారతీయులకు శుభవార్త.. గ్రీన్‌కార్డుపై కొత్త బిల్లు



వాషింగ్టన్: అమెరికాలోభారతీయులు ఊరట కల్పించి కీలక పరిణామం చోటు చేసుకుంది. రిట్-ఆధారిత ఇమ్మిగ్రేషన్ వ్యవస్థను పునరుద్ధరించాలని, గ్రీన్ కార్డ్ వార్షిక కేటాయింపులను 45 శాతానికి పెంచాలని కోరుతూ ఒక ప్రతిపాదనను అమెరికా ప్రతినిధులు సభలో ప్రవేశపెట్టారు. తాజా బిల్లు ప్రకారం ప్రస్తుతం కేటాయిస్తున్న గ్రీన్ కార్డుల సంఖ్య సంవత్సరానికి లక్ష 20వేలనుంచి ఒక లక్ష, 75వేలకు పెరగనుంది. ఈ ప్రతిపాదనతో గ్రీన్ కార్డుకోసం వేచిచూస్తున్న 5లక్షల మంది భారతీయులకు లబ్ధి చేకూరతుందని అంచనా.

ఈ బిల్లు ప్రకకారం గ్రీన్ కార్డుల కేటాయింపు సంవత్సరానికి 1,20,000 నుండి 1,75,000 లకు పెంచాలని సభ్యులు ప్రతిపాదించారు. హెచ్1బి వీసాతో అమెరికాలో అడుగుపెడుతున్న భారత ఐటీ ఇంజనీర్లు ఆ తర్వాత గ్రీన్ కార్డు (శాశ్వత నివాస) హెూదా పొందుతున్నారు. అయితే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గ్రీన్‌కార్డు కొన సాగింపుపై చేసిన ప్రకటన అందోళన రేకెత్తిం చింది. అయితే ఈ కొత్త బిల్లు చట్టంగా మారితే భారత ఐటీ ఇంజనీర్లకు ప్రయోజనం చేకూరు తుందన్న విశ్లేషణ వినిపిస్తోంది.

కాగా అమెరికాలో నివాస హెూదా కల్పించే గ్రీన్ కార్డులను సొంతం చేసుకునే వారిలో సింహ భాగం భారతీయులేనన్న విషయం తెలిసిందే. ట్రంప్ సర్కారు మద్దతుతో ప్రతినిధుల సభ ముందుకు చేరిన ఈ బిల్లు ఆమోదం పొంది, అద్యక్షుడి సంతకం కూడా పూర్తయి చట్టంగా మారితే, ప్రస్తుతమున్న వైవిధ్య వీసా కార్యక్రమానికి చెక్ పడతుందని భావిస్తున్నారు.

# పాక్షికంగా గడ్డకట్టిన దాల్ సరస్సు

**శ్రీనగర్‌లో -6.3 డిగ్రీల సెంటీగ్రేడ్‌కు పడిపోయిన ఉష్ణోగ్రత**

దిల్లీ: ఉత్తరాదిని గడ్డకట్టే చలి వణికిస్తోంది. శ్రీనగర్‌లోని ప్రముఖ దాల్ సరస్సు కొన్ని చోట్ల గడ్డకట్టింది. నగరంలో ఉషో?గత్ర మంగళవారం రాత్రి మైనస్ 6.3 డిగ్రీల సెంటీగ్రేడ్‌కు పడిపోయింది. ఇక్కడ -6 అంతకన్నా తక్కువకు ఉషో?గ్రతలు పడిపోవడం వరుసగా ఇది నాలుగోరాత్రి. కార్గిల్ పట్టణంలో -23, లేహ్ పట్టణంలో -17.4 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉషో?గ్రతలు నమోదయ్యాయి.



# సమయం కవి

## మహా మనిషి

విశ్వనాథ దత్తా
భువనేశ్వరీ దేవి
దంపతుల తనయునిగా
జన్మించి
యుక్త వయస్సునందు
జ్ఞాన సముపార్జనతో
నిర్వికల్ప సమాధి స్థితిని
సాధించి
రామకృష్ణుని
ప్రియ శిష్యునిగా ఎదిగి
మానవ జాతికి మేలు
చేయగల మహాశక్తి
అని కొనియాడబడి
ఆధ్మాత్మిక జ్ఞానమే
ప్రపంచాన్ని శాంతి
మార్గము వైపు
నడిపిస్తుందని
అంతర్వాణి ప్రభోదముతో
సత్ ప్రవర్తనను
అనుసరింపజేయుటయే
మానవజాతి మనుగడకు
సోపానమని
మతమంటే
మూఢ విశ్వాసం
కాకూడదని
విశ్వమత సభలో
విశదీకరించి
జాతిని జాగృతము చేయ
సంకల్పించి మానవజాతికి
మహోదయాన్ని అందించిన
మహా మనిషి వివేకానందుడు

...కవితా రచన
ఆర్.శంకర్
సెల్ నెం: 9849213779

# పంచాంగం

మాసం : ధనుర్మాస; తిథి : ఏకాదశి తె.9.07; చిత్ర ఉ.7.18; ప.వ.1.09ల 2.49.

**శుక్రవారం 12-01-2018**

**మేషం** : కాంట్రాక్టర్లకు సదవకాశాలు లభించినా ఆర్థిక ఒత్తిడి ఎదుర్కొనక తప్పదు. కాంట్రాక్టర్లకు అధికమైన ఒత్తిడి తప్పదు. **వృషభం** : ఇంటర్వ్యూలలో శ్రద్ధ వహిం చండి. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండాలి. విద్యార్థులు ఉన్నత విద్యల కోసం విదేశాలు వెళ్లేందుకు మార్గం సుగమవుతుంది. ఇతరుల ఆంతరంగిక విషయాలలో తలదూర్చకండి. **మిథునం** : రావలసిన బకాయిల విషయంలో మెళుకువ అవసరం. సోదరీ, సోదరు లతో ఏకీభావం కుద రదు. లీజు, ఏజెన్సీ, నూతన కాంట్రాక్టులు అనుకూలిస్తాయి. స్నేహ పరి చయాలు విస్త రిస్తాయి. **కర్కాటకం** : ఆహార వ్యవహారాలలో మెళుకువ వహిం చండి. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. **సింహం** : మీ ఆదాయానికి మించి ఖర్చులు అధికమవుతాయి. మీ సంతానం చదువుల్లో బాగా రాణిస్తారు. నిర్మాణ పథకాలలో పురోభివృద్ధి కానవస్తుంది. ఉద్యోగస్తులు తోటివారి కారణంగా అధికారులతో మాట పడవలసి వస ్తుంది. షేర్ మార్కెట్ రంగాల వారికి సామాన్యం. పండ్లు, పూలు, కూరగాయల వ్యాపారస్తులుకు లాభదాయకం. **కన్య** : లిటిగేషన్ వ్యవహా రాలలో జాగ్రత్త వహించండి. ధనం సమయానికి అందుట వలన సంతృప్తి కాన వస్తుంది. బంధుమిత్రులతో సంబంధ బాంధవ్యాలు బాగుగా ఉంటాయి. దైవ, పుణ్య, సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. విద్యార్థులు ఉన్నత ప్రయా ణాలు అనుకూలిస్తాయి. **తుల** : కందులు, ఎండుమిర్చి, స్టాకిస్టులు, వ్యాపారస్తులు సంతృప్తి కానవస్తుంది. రవాణా రంగాలలో వారికి మిశ్రమ ఫలితం కానవస్తుంది. రచయితలకు, ప్రేమాను బంధాలు బలపడతాయి. రాజకీయాల్లో వారికి తెలివితేటలకు మంచి గుర్తింపు లభిస్తుంది. **వృశ్చికం** : కుటుంబీకుల నుంచి సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది. ఫ్యాన్సీ, సుగంధ ద్రవ్య, రసాయన వ్యాపారస్తులకు లాభదాయకం. ఉపాధ్యాయులు ఒత్తిడి సమస్యలకు లోనవుతారు. ఎదుటివారు మీకు సమఉజ్జీలేనని గ్రహించండి. గత అనుభవాలు జ్ఞప్తికి రాగలవు. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్లు అనుకూలిస్తాయి. **ధనుస్సు** : స్త్రీలకు నూతన వ్యక్తుల పరిచయం ఎంతో ఇబ్బంది కలిగిస్తుంది. మార్కెటింగ్ రంగాల్లో వారికి, పత్రికా, ప్రైవేటు సంస్థల్లో వారికి మార్పులు అనుకూలిస్తాయి. **మకరం** : ఉపాధ్యాయులకు ఒక సమాచారం ఆసక్తి కలిగి స్తుంది. స్త్రీలు ప్రముఖుల సిఫార్సుతో దైవ దర్శనాలను త్వరగా ముగించుకుంటారు. **కుంభం** : ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. స్త్రీలు తేలికగా మోసపోయే ఆస్కారం కలదు. **మీనం** : ఆర్థిక విష యాల్లో ఒకడుగు ముందుకు వేస్తారు. కాంట్రాక్టర్లకు అధికా



# గోవుల్లు తెల్లన.. గోధూళి ఎర్రన..

**ఆవులోని ఔషధ గుణగణాలు**

అటామిక్ రేడియేషన్ నుంచి రక్షణ పొందగల సర్వాధిక శక్తి ఆవు పాలలో వుందని రష్యా శాస్త్రవెత్త శిరోవిచ్ ఆనాడే గుర్తించాడు. పారవేసిన పదార్థాలు ఆవులు తిన్నప్పటికీ వాటి పాలు స్వచ్ఛమైనవిగా ఉంటాయి.

ఇండ్లల్లో వాకిళ్లను ఆవుపేడతో అలికితే వారు రేడియో ధార్మిక కిరణాల నుంచి సురక్షితంగా ఉంటారు. పాలు తాగితే హృదయ సంబంధరోగాలు దూరమవుతాయి. అదేవిధంగా శరీరంలోని చురుకు దనాన్ని కలిగిస్తాయి.

జ్ఞాపకశక్తికి ఆవు శ్రేష్ఠమైనది. ఆవు నెయ్యిని వేడి చేస్తే దానివల్ల వచ్చే పొగ వాతావరణ కాలుష్య రహితం చేస్తుంది. నెయ్యితో యజ్ఞయాగాదులు నిర్వహిస్తే రేడియో ధార్మిక కిరణాల నుంచి రక్షణ అభిస్తుంది.

ఆవు దాని సంతతి వినిపించే శబ్దాలతో మానవుల్లోని మానసిక వికారాలు నిర్మూలమవు తాయి. ఆవు పేడలో కలరా వ్యాధిలోని క్రిములను నాశనం చేయగల లక్షణాలు ఉన్నాయని ప్రముఖ వైద్యులు పరిశోధనలో తెలిపారు.

క్షయ రోగులను కొద్ది రోజులు గోశాలలో ఉంచితే ఆవు పేడ, ఆవు మూత్రం యొక్క వాసనలకు క్షయ రోగం నాశనమవుతుంది. ఒక తులం నెయ్యితో యజ్ఞం నిర్వహిస్తే ఒక టన్ను ఆక్సిజన్ పెరుగుతుంది.

పశువధశాలల వల్ల భూకంపాలు సంభవిస్తా యని పూర్వీకులు పేర్కొన్నారు.

# సంకీర్తన

